

మన రాష్ట్రం మన వార్తలు
తెలంగాణ వార్త

సంపుటి: 6 సంచిక :268 పేజీలు : 6 వెల : రూ.3/- 28-10-2023

Circulated at : Hyderabad Nalgonda MahaboobNagar Medak Khammam Warangal Nizamabad Vijayawada Thirupathi, Guntur,

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిసిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మన రాష్ట్రం మన వార్తలు తెలంగాణ వార్త తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం. ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు.

సెల్: 90638 81333

కాంగ్రెస్ వస్తే.. మింగుడుబంధు

- కాంగ్రెస్ వస్తే.. మింగుడుబంధు
- రైతుబంధు, దళితబంధు ఎందుకివ్వలేకపోయారు?
- వాళ్లను గెలిపిస్తే రెండు పథకాలు అటకెక్కిస్తారు
- దేశంలో 24 గంటల కరెంటిచ్చింది నేనొక్కడినే
- ఎన్నికల ప్రచార సభల్లో సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు
- తుమ్మలను మంత్రిని చేసి ఏకఛత్రాధిపత్యం ఇచ్చా
- ఓడిపోయి ఇంట్లో కూర్చుంటే మిత్రుడని చాన్సిచ్చా
- ఆయన జిల్లా నుంచి ఎన్నికల్లో ఇచ్చింది సున్నా
- పార్టీ మారిన నేతలపై ముఖ్యమంత్రి తీవ్ర వ్యాఖ్యలు

ఖమ్మం/మహబూబాబాద్, అక్టోబరు 27 వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతుబంధు, దళితబంధును ఎత్తేస్తుందని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరించారు. గత కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, దళితబంధు లేవని.. ఆ పార్టీకి తెలిసింది మింగుడు బంధు ఒక్కటేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెసకు అధికారం ఇస్తే కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయని, చివరకు వైకుంఠపాళిలో పెద్ద పాము నోట్లో పడినట్లుగా తెలంగాణ ప్రజల బతుకు మళ్లీ మొదటికి వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా పాలేరు, మహబూబాబాద్ జిల్లా కేంద్రం, హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గాల్లో నిర్వహించిన మూడు బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ముఖ్యనేతలు రేవంత్, ఉత్తమ్, భట్టిలను లక్ష్యంగా చేసుకున్నారు.

వివరాలు 2లో..



బీజేపీ అధికారంలోకి వస్తే

బీసీ సీఎం!

- కేసీఆర్ మళ్లీ వస్తే దళిత వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తారా?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలు.. వాటికి సంక్షేమం పట్టదు
- బీజేపీతోనే అభివృద్ధి.. రామమందిర ప్రారంభానికి తరలిరండి
- సూర్యాపేట జనగర్జన సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- విజయవాడ హైవేను ఆరు లేన్లు చేస్తాం.. కిషన్‌రెడ్డి హామీ

నల్లగొండ/ సూర్యాపేట, అక్టోబరు 27 తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన నేతను సీఎం చేస్తామని ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. ఇచ్చిన మాట తప్పిందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈసారైనా బీఆర్ఎస్ పార్టీ దళితుడిని సీఎం చేస్తుందా అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభలో అమిత్ షా ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బీఆర్ఎసలకు

వివరాలు 2లో..

జంపింగ్‌లకు జాక్‌పాట్!

- 45 మందితో కాంగ్రెస్ మలి జాబితా..
- వీరిలో 20 మంది కొత్తగా వచ్చినవారే
- 19 సీట్లను పెండింగ్‌లో పెట్టిన పార్టీ
- రెండో జాబితాలోనూ రెడ్లకు పెద్దపీట
- సగానికిపైగా అగ్రకులాలకే.. బీసీలకు
- 8 సీట్లే3 కమ్మ, 2 వెలమ, 1 బ్రాహ్మణ
- వర్గానికిప్రకటించిన వంద సీట్లలో
- బీసీలకు 20..మొత్తం స్థానాల్లో 25 దాటడం కష్టమే!
- కామారెడ్డి, సిరిసిల్ల సీట్లు పెండింగ్‌లోనే..!
- తుమ్మలకు ఖమ్మం, పొంగులేటికి పాలేరు
- మునుగోడు రాజగోపాల్‌రెడ్డికే..
- యాష్కి, అజర్, కొమ్మూరికి టికెట్లు
- కంటోన్మెంట్ నుంచి గద్దర్ కూతురికి చాన్స్



వివరాలు 2లో..

హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్టోబరు 27 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన నేతలు జాక్‌పాట్ కొట్టారు. శుక్రవారం 45 మంది అభ్యర్థులతో రెండో జాబితా ప్రకటించిన ఆ పార్టీ.. కొత్తగా చేరిన

యూపీఏ పాడైన సెల్‌ఫోన్

వివరాలు 2లో..



రాహుల్.. రాజకీయ అజ్ఞాని

- తెలంగాణ గురించి ఏం తెలుసు..?
- కాంగ్రెస్‌కు కేసీఆర్ డబ్బులు: కిషన్‌రెడ్డి
- సిరిసిల్లలో కేటీఆర్ లోకల్ అయితే.. కోరుట్లలో నేనూ లోకలే: ఎంపీ అర్వింద్



- బీజేపీ తొలి జాబితాలో మార్పులు..?
- మహబూబ్‌నగర్ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి

వివరాలు 2లో..

కాంగ్రెస్ వస్తే.. మింగుడుబంధు

ఖమ్మం/మహబూబాబాద్, అక్టోబరు 27 వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతుబంధు, దళితబంధును ఎత్తేస్తుందని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరించారు. గత కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, దళితబంధు లేవని.. ఆ పార్టీకి తెలిసింది మింగుడు బంధు ఒక్కటేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెసకు అధికారం ఇస్తే కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయని, చివరకు వైకుంఠపాళిలో పెద్ద పాము నోట్లో పడినట్లుగా తెలంగాణ ప్రజల బతుకు మళ్లీ మొదటికి వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా పాలేరు, మహబూబాబాద్ జిల్లా కేంద్రం, హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గాల్లో నిర్వహించిన మూడు బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ముఖ్యనేతలు రేవంత్, ఉత్తమ్, భట్టిలను లక్ష్యంగా చేసుకున్నారు.రేవంత్ మూడు గంటల కరెంటు సరిపోతుంది అంటున్నాడని, ఉత్తమ్ రైతుబంధు దండగ అంటున్నాడని, భట్టి ఏకంగా ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తానంటున్నారని ప్రస్తావించారు. ఇలాంటి వాళ్లకు అధికారం ఇస్తారా? ఈ పథకాలు అక్కర్లేదా? అంటూ ప్రతీ సభలోనూ ప్రశ్నలు వేస్తూ తనకు అనుకూలంగా సమాధానాలు రాబట్టారు. విలువైన ప్రజల పన్నుల సొమ్మును రైతులకిచ్చి చెడగొడుతున్నానని ఉత్తమ్ అన్నారని, 24 గంటల కరెంటు ఇవ్వడం వల్ల దుబారా అవుతోందని రేవంత్ చెబుతున్నారని ఆరోపించారు. రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే తానని, తనకు ముందు రైతుల కష్టాలను పట్టించుకున్నోడే లేడని కేసీఆర్ వ్యాఖ్యానించారు. రైతు సచ్చిండా బతికిండా అని పట్టించుకొనే నాధుడే గతంలో లేరన్నారు. సహకార సంఘాల రుణాలు తీర్చలేదని తలుపులు ఊడబీక్కొని తీసుకొని పోయిన రోజులున్నాయని చెప్పారు. తనలాగా గతంలో ఏ ప్రభుత్వమూ రైతులకు ఉదారంగా ఇవ్వలేదన్నారు.రైతుబంధు పథకాన్ని చూసి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ 'శభాష్ చంద్రశేఖర్. బాగా చేశావు' అని మెచ్చుకున్నారని, ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించిందని కేసీఆర్ చెప్పారు. తమ చొరవ వల్లే ధాన్యం పండించే రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు. తాను కాపోన్ని కాబట్టి రైతుల కష్టాలు ఎరిగి పాలిస్తున్నానని చెప్పారు. నేరుగా అధికారులను గ్రామాలకే పంపించి ధాన్యం కొంటూ, రైతుల ఖాతాల్లో డబ్బు వేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎరువుల బస్తాలు కూడా పోలీస్ స్టేషన్లలో పెట్టి అమ్మాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల బస్తాలు, కల్తీలేని విత్తనాలు కొరత లేకుండా దొరుకుతున్నాయని, కల్తీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైళ్లలోకి నెడుతున్నామని తెలిపారు. ?తెలంగాణ తప్ప ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ సహా దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని కేసీఆర్ ప్రస్తావించారు.

వృద్ధాప్య పెన్షన్లను ఎన్నికల్లో గెలవగానే మూడు వేలకు, ఆ తర్వాత అంచెల వారీగా రూ.5వేలకు తీసుకెళ్తామన్నారు. రూ.50 వేల నుంచి కల్యాణ లక్ష్మిని రూ.లక్షకు తీసుకుపోయామని గుర్తు చేశారు. కాంగ్రెసకు బంజారాలపై ఏ మాత్రం గౌరవం లేదని కేసీఆర్ అన్నారు. బెల్లయ్య నాయక్‌కు టికెట్ ఇవ్వాలని లంబాడా హక్కుల పోరాట సమితి వాళ్లు పోరాటం చేస్తే.. 'లంబాడోళ్లకు వెయ్యి చేతిలోపెట్టి గుడుంబా పోస్తే ఓట్లు వాళ్లే వేస్తరు' అని రేవంత్ మాట్లాడుతున్నాడని చెప్పారు. ధరణి రికార్డులు భద్రమని, రైతు బొటనవేలితోతప్ప ముఖ్యమంత్రి స్వయంగా ఓపెన్ చేయాలన్న వీలుకాదని చెప్పారు. రైతుబంధు కావాలంటే ధరణి ఉండాల్సిందేనన్నారు. ధరణి బంద్ అయితే గ్రామాల్లో పైరవీకారులు పుట్టుకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ మీద పెత్తనం కావాలే.. ప్రజల సంక్షేమం కాదు' అని అన్నారు. వరంగల్ రింగ్‌రోడ్ కోసం ల్యాండ్ పూలింగ్ ఉండదని, సీఎంగా చెబుతున్నానని చెప్పారు.

తుమ్మలది నరం లేని నాలుక

నిన్న మొన్నటి వరకు కేసీఆర్ వల్లనే పాలేరుకు మోక్షమొచ్చిందని మాట్లాడిన నరం లేని నాలుకలు.. ఇవాళ ఉల్టా మాట్లాడుతున్నాయని తుమ్మల నాగేశ్వర్‌రావును ఉద్దేశించి కేసీఆర్ అన్నారు. సత్యం మారదని, ఎవరి వల్ల పాలేరుకు మోక్షమొచ్చిందో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. భక్తరామదాసు ప్రాజెక్టుకు ముందు పాలేరులో భూముల ధరలేంటో.. ప్రస్తుతం ఎలా పెరిగాయో, అది ఎవరి పుణ్యమో తెలుసన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి కాబోతుందని, పాలేరుకు అనుసంధానం కాబోతోందని చెప్పారు. అది పూర్తయితే సాగర్ కెనాల్ కింద ఉన్న ఆయకట్టుకు నీళ్ల పీడ వదిలిపోతుందన్నారు. మరోసారి గెలిపిస్తే కృష్ణా జలాలతో సంబంధం లేకుండా గోదావరి జలాలతోనే ఖమ్మం కరువు తీరుస్తానన్నారు. తుమ్మల తనకు పార్టీ అన్యాయం చేసినట్లుగా మాట్లాడుతున్నాడని, ఆయన ఖమ్మంలో అజయ్ మీద ఓడిపోయి ఇంట్లో కూర్చుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత స్నేహం ఉందని, సీనియర్ నాయకుడని తీసుకొచ్చి మంత్రి పదవి ఇచ్చి ఎమ్మెల్సీని చేశామని కేసీఆర్ చెప్పారు.

తర్వాత పాలేరులో వెంకటరెడ్డి చనిపోయాడని, వాస్తవానికి వెంకటరెడ్డి సతీమణిని అభ్యర్థిగా చేద్దామనుకున్నప్పటికీ, తుమ్మల వచ్చి తనకు అవకాశమిస్తే పాలేరుకు సేవచేస్తా అనడంతో ఆ ఎన్నికల్లో తామంతా వచ్చి దండం పెడితే 42వేల మెజార్టీతో గెలిచాడన్నారు. మంత్రిని చేసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేసి ఐదేళ్లు జిల్లాపై ఏక ఛత్రాధిపత్యం ఇస్తే ఆయన ఏం చేయలేదని, ఎన్నికల ఫలితాల్లో మిగిలింది గుండు సున్నా అని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు కూడా రాకుండా చేశారని ఆరోపించారు.బీఆర్ఎసకు తుమ్మల అన్యాయం చేశాడా? బీఆర్ఎస్ తుమ్మలకు అన్యాయం చేసిందా ప్రజలే చెప్పాలన్నారు. పొంగులేటిని ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడుతూ, డబ్బు అహంకారంతో.. ఎవరినైనా కొనగలమనే భ్రమలో శ్రీనివాసరెడ్డి ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ వాకిలి కూడా తొక్కనివ్వబోమని ఆయన అంటున్నారని, ప్రజాస్వామ్యాన్నే కొంటామనే అహంకారపూరిత మాటలు ఇక్కడ చెల్లవని వ్యాఖ్యానించారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి ఓట్లు తీసుకుని ప్రజలను ఏమార్చితే.. ప్రజలు అదే చేయిపెట్టి కడుపులో పేగులు లాగుతారని హెచ్చరించారు. పాలేరు నియోజకవర్గ సభలో ప్రజలు ఎండవేడిమికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది చూసిన కేసీఆర్.. 'మీ ఎమ్మెల్యేకు ముందే చెప్పా.. టెంట్లు వేయాలని. మీరు ఎండలో ఉండడం చూస్తే నాకు బాధేస్తుంది. ఇంకా మాట్లాడుదామని ఉన్నా మీ ఇబ్బందిని గుర్తించి మాట్లాడలేకపోతున్నా'అని చెప్పి ముగించారు.

రాహుల్.. రాజకీయ అజ్ఞాని



తెలంగాణ పోరాట చరిత్ర గురించి తెలియని రాజకీయ అజ్ఞాని రాహుల్ గాంధీ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలపై ఆయనకు అవగాహన లేదని అన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు ఆధారంగా బీజేపీకి వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేవెళ్ల మాజీ ఎమ్మె ల్యే కె.ఎస్. రత్నం, పలువురు సర్పంచులు బీజేపీలో చేరారు. వారందరికీ కిషన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనంటూ రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎసకు కాంగ్రెస్ బీ టీం అని.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఎంఐఎం ఏ టీం అని, అవన్నీ ఒక్కటేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత బీఆర్ఎసలోకి చేర్చుకోవడానికి సీఎం కేసీఆర్ వారికి డబ్బులు ఇస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ప్రగతి భవన్‌ను తెలంగాణ ప్రజా ప్రగతి భవన్‌గా మారుస్తామని కిషన్‌రెడ్డి ప్రకటించారు. మంత్రి కేటీఆర్ సిరిసిల్ల లోకల్ అయితే.. కోరుట్లలో తాను కూడా లోకలేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల లో శుక్రవారం ఏర్పాటు చేసిన బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కోరుట్లలో పుట్టానని.. ఇది తన తల్లిగారి ఊరని చెప్పారు. జాతీయ భావం ఎక్కువ ఉన్న ప్రాంతం కోరుట్ల అని, తనను నాన్ లోకల్ అన్న వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతాన న్నారు. నిజామాబాద్ ఎంపీగా తన పరిధిలోని ఏడు నియోజవర్గాల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు తనకుందని ఆయన అన్నారు.

పోటీ నుంచి తప్పుకున్న జితేందర్‌రెడ్డి

బీజేపీ విడుదల చేసిన తొలి జాబితాలో కొన్ని మార్పులు ఉండవచ్చని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మహబూబ్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తనయుడు మిథున్‌రెడ్డి పోటీ చేయనున్నారు. ఈ మేరకు బీజేపీ ప్రకటించింది. తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు జితేందర్‌రెడ్డి అంతర్గతంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా పార్టీ నాయకత్వం మిథున్ పేరును ఖరారు చేసింది.

బీజేపీని వీడిన నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు..


నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ టికెట్ రాకపోవడంతో తీవ్రమనస్తాపంతో ఉన్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి పార్టీకి రాజీనామా చేశారు.

బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం!

నల్లగొండ/ సూర్యాపేట, అక్టోబరు 27 తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన నేతను సీఎం చేస్తామని ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. ఇచ్చిన మాట తప్పిందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈసారైనా బీఆర్ఎస్ పార్టీ దళితుడిని సీఎం చేస్తుందా అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభలో అమిత్ షా ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బీఆర్ఎసలకు ప్రజా సంక్షేమం పట్టదని, ఆ రెండు పార్టీలు కుటుంబ పార్టీలని ధ్వజమెత్తారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని సోనియాగాంధీ చూస్తుండగా, కేటీఆర్‌ను సీఎం చేయాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ పార్టీలను ప్రజలు నమ్మవద్దని కోరారు.కాంగ్రెస్, బీఆర్ఎసలకు తెలంగాణ అభివృద్ధి పట్టదని, మోదీ దిశానిర్దేశంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ పేదల వ్యతిరేక పార్టీ అని దళితులకు, బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దళిత కుటుంబాలకు మూడెకరాల చొప్పున భూమి ఇస్తానని హామీ ఇచ్చారని, ఎక్కడ ఇచ్చాడో చెప్పాలన్నారు. దళితుల సంక్షేమానికి రూ.50 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి అమలు చేయలేదని, బీసీల సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు అని చెప్పి ఆ హామీనీ గాలికి వదిలేశారని విమర్శించారు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తూ బీసీ కమిషన్‌ను అన్ని అధికారాలతో ఏర్పాటు చేసిందని చెప్పారు.

కృష్ణాజలాల్లో వాటాకు బోర్డు ఏర్పాటు

కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కులు కాపాడటానికి ట్రైబ్యునల్ బోర్డును ఏర్పాటు చేశామని అమిత్ షా చెప్పారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద రాష్ట్రం లోని 40 లక్షల మంది రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున ఇప్పటికే రూ.9 వేలకోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీటిని అందించడానికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నాలుగేళ్లుగా తెలంగాణలో 1.90 కోట్ల మంది నిరుపేదలకు ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. 'తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కోట్లాది రూపాయలను కేటాయించింది. సమక్క సారక్క పేరుతో



గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. ఏ ప్రభుత్వం కూడా పసుపు రైతులను పట్టించుకోలేదు. మోదీ ప్రభుత్వం మాత్రం పసుపు బోర్డును ఏర్పాటు చేసింది' అని అమిత్ షా చెప్పారు.

జనవరి 22న అయోధ్యకు తరలి రండి!

అయోధ్యలో రాముడు జన్మించిన ప్రదేశంలో రామాలయం నిర్మించాలని 550 ఏళ్లుగా అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయి. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేశారు. రామాలయం పూర్తి కావచ్చింది. వచ్చే ఏడాది జనవరి 22న ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించనున్న రామమందిరం ప్రారంభోత్సవానికి సూర్యాపేట జిల్లా ప్రజలు తరలిరావాలి' అని అమిత్‌షా పిలుపునిచ్చారు.

ప్రజలకు అందుబాటులో ఉండే సీఎం

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఆశీర్వదిస్తే ఫాంహా స్‌లో ఉండే సీఎం ఉండడని, ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమంత్రి ఉంటాడని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే తర్వాత వారు బీఆర్ఎసకు అమ్ముడుపోతారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కవల పిల్లలని వారికి ఓటేస్తే మజ్లిసకు ఓటు వేసినట్లేనని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే చీడపీడలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే బీమా డబ్బులు చెల్లించి, పూర్తిగా నష్టపరిహారం అందజేస్తుందని చెప్పారు. ఉచిత విద్య, వైద్యం అందిస్తామ ని, హైదరాబాద్-విజయవాడ మార్గాన్ని ఆరు లేన్లుగా విస్తరిస్తామని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చారు.

జంపింగ్‌లకు జాక్‌పాట్!

హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్టోబరు 27 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన నేతలు జాక్‌పాట్ కొట్టారు. శుక్రవారం 45 మంది అభ్యర్థులతో రెండో జాబితా ప్రకటించిన ఆ పార్టీ.. కొత్తగా చేరిన వారిలో ఏకంగా 20 మందికి అవకాశం కల్పించింది. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన బండి రమేశ్, జగదీశ్వర్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్ భర్త శ్యామ్‌నాయక్ తదితరులు టికెట్లు దక్కించుకోగలిగారు. వీరితోపాటు కాంగ్రెసను వీడి బీజేపీలో చేరి.. తిరిగి కాంగ్రెసలోకి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీఆర్ఎసలోకి వెళ్లివచ్చిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వంటి వారికీ టికెట్లు దక్కాయి. తొలి జాబితా 55 సీట్లలో 12 సీట్లు బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీల నుంచి ఇటీవలి కాలంలో కాంగ్రెసలోకి వచ్చిన వారికి కేటాయించిన సంగతి తెలిసిందే.

దీంతో ఇప్పటివరకు రెండు జాబితాల్లో కలిపి ప్రకటించిన వంద సీట్లలో 32 సీట్లు కొత్తగా వచ్చిన వారికే దక్కినట్లయింది. దాదాపు నాలుగు రోజులపాటు సుదీర్ఘ కసరత్తు తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం 45 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను ప్రకటించింది. శుక్రవారమే కాంగ్రెస్ పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి యథా ప్రకారం మునుగోడు సీటు దక్కింది. పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్, చిన్నారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పీజేఆర్ కూతురు విజయారెడ్డి, మాజీ క్రికెటర్ మహ్మద్ అజరుద్దీన్, గద్దర్ కుమార్తె జీవీ వెన్నెల వంటి ప్రముఖులకు సీట్లు దక్కాయి. ఖమ్మం సీటును తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు సీటును పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కేటాయించిన కాంగ్రెస్ అధిష్ఠానం ఈ స్థానాలను కమ్యూనిస్టులకు కేటాయించే ప్రసక్తే లేదని స్పష్టంగా ప్రకటించింది. తాము ఇవ్వజూపిన సీట్లకు ఒప్పుకోకపోతే..ఆ సీట్లను కూడా తమ అభ్యర్థులకే కేటాయించవచ్చునని ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. కాగా, కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డి, గజ్వేల్ సీట్లకు అభ్యర్థుల పేర్లు ప్రకటించకుండా కాంగ్రెస్ ఉత్కంఠను మిగిల్చింది. కేసీఆర్‌పై పోటీకి తాము సిద్ధమేనని ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి అధిష్ఠానానికి తెలిపారు. వీరి పేర్లను అధిష్ఠానం ఆమోదించినట్లు సమాచారం.

అగ్రకులాలకు పెద్దపీట..

కాంగ్రెస్ రెండో జాబితాలోనూ రెడ్డి సామాజిక వర్గానికే అత్యధిక సీట్లను కేటాయించారు. 45 సీట్లలో 21 సీట్లు వారికే దక్కాయి. తొలి జాబితాలో కేటాయించిన 17 సీట్లతో కలిపి రెడ్లకు ఇప్పటికి 38 సీట్లు దక్కినట్లయింది. తొలి జాబితాలో వెలమ సామాజిక వర్గం వారికి 7 సీట్లు కేటాయించగా.. తాజాగా మరో ఇద్దరికి కేటాయించారు. దీంతో వారి సంఖ్య 9కి చేరింది. తొలి జాబితాలో కమ్మ వర్గానికి ఒక్క సీటూ ఇవ్వని కాంగ్రెస్.. ఈసారి మాత్రం మూడు సీట్లు కేటాయించింది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు(ఖమ్మం), ప్రముఖ బిల్డర్ బండి రమేశ్(కూకట్‌పల్లి), రావి శ్రీనివాస్ (సిర్పూర్)కు సీట్లు దక్కాయి. బ్రాహ్మణ సామాజిక వర్గానికి తొలి జాబితాలో రెండు, రెండో జాబితాలో ఒక సీటు.. వెరసి మూడు సీట్లు దక్కాయి. మొత్తం వంద సీట్లలో 53 సీట్లు అగ్రకులాలకు కేటాయించారు.

యూపీఏ పాడైన సెల్‌ఫోన్

ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ప్రధాని మోదీ శుక్రవారం మరోసారి కాంగ్రెసపై విమర్శలు గుప్పించారు. 2014 అంటే కేవలం తేదీలు కాదని, నూతన శకం ప్రారంభమైన సంవత్సరమని చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపారు. ఇక్కడ జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ సెల్‌ఫోన్ల రంగంలో దేశం సాగించిన ప్రగతిని గణాంకాలతో వివరించారు. ఒకప్పుడు మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకోగా ప్రస్తుతం గూగుల్, ఆపిల్ వంటి సంస్థలు దే?శంలో ఉత్పత్తిని ప్రారంభించాయని, తద్వారా ఎగుమతి చేయగలిగే స్థాయికి చేరుకున్నామని చెప్పారు. యూపీఏ హయాంలో 2జీ సేవల స్పెక్ట్రం కేటాయింపులో జరిగిన అవినీతి అందరికీ తెలిసిందేనని, కానీ తమ ప్రభుత్వం ఎలాంటి మరకలు లేకుండా 4జీ సేవలను అందించిందని చెప్పారు.

కుందనపల్లిలోని బూడిదను దోపిడి చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలి



రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా అంతర్గం మండల ఐ.వొ.సి మరియు హిందుస్తాన్ పెట్రోలియం లారీ డ్రైవర్స్ మరియు హెల్పర్స్ ను కలిసిన రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.స్థానిక శాసన సభ్యుడు కోట్ల రూపాయలతో నాయకులను కొంటున్నారని వారు కోట్ల రూపాయలతో నాయకులను కొన్న ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని అన్నారు.

ఈ రోజు ఉద్యోగం కావాలి అంటే లక్షల రూపాయలు పెట్టి ఉద్యోగాలు కొనే పరిస్థితి వచ్చింది. కుందనపల్లిలోని యాష్ ప్లాంట్ లోని బూడిదను స్థానిక శాసన సభ్యుడు దోపిడి చేస్తున్నరాని ఆరోపించారు. నాకు ఒక్క రూపాయి లేదు అన్న స్థానిక శాసన సభ్యుడు ఇప్పుడు ఓటుకు 10వేల రూపాయలు ఇస్తాడాటా.. ఈ డబ్బు ఎక్కడిది అని ప్రశ్నించారు.దళిత బందు, మైనారిటీ బందు, బిసి బందు అని మాయ మాటలు చెప్పి ఏ ఒక్క పథకం పూర్తి స్థాయిలో పేదలకు అందలేదాని,బీఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్యే బంధువులకు మాత్రమే ఈ పథకలు ఇచ్చారని అన్నారు.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పూర్తిగా దోపిడి పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు.బొందల గడ్డగా చేసి ఈ ప్రాంతం నుండి వలస పోయే పరిస్థితి తీసుకు వచ్చారని అన్నారు.ఒక్క సారి అలోచన చేయండి పేద ప్రజల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్ర ప్రభుత్వమే బీసీ జనగణన చేపట్టాలి



ముఖ్యమంత్రికి కేసీఆర్ కి బీసీ సంఘాల నాయకుల బహిరంగ లేఖ
న్యూస్

మంచిర్యాల జిల్లా శుక్రవారం బీసీ సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ.బీహార్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి లు.కేసీఆర్ జగన్మోహన్ రెడ్డి.కేంద్రంతో సంబంధం లేకుండానే బీసీ జనగణన చేపట్టాలని వచ్చేనెల 15వ తేదీ నుండి బీసీ కులగననకు శ్రీకారం చుట్టడం జరిగింది జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని బీసీ సంఘాల ఐక్యవేదికగా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నాం అధికారంలోకి రాగానే జనగణన చేస్తామని కేంద్రంలోని బిజెపి అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని రాష్ట్ర ప్రభుత్వం విన్నకుండిపోయాయి ఈ రెండు ప్రభుత్వాలు కూడా బీసీలను మోసం చేస్తున్నాయి బీసీ గణన తామే చేసుకుంటామని జాతీయ పార్టీ అయినా బిఆర్ఎస్ ఉత్తర్వులు తీసుకువచ్చి దేశానికే ఆదర్శ పార్టీగా నిలవాలని కోరుతున్నాం ఇప్పటికీ బీసీ లెక్కలు లేవని మన యూపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను న్యాయస్థానం కొట్టేసింది అదే తరహాలో ఎంపీ లో కూడా నేస్తాలను కొట్టేసింది తెలంగాణలో 34 శాతం నుండి 18 శాతం కుదించారు ఏడు శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 60 శాతం ఉన్న బీసీలకు 20% కూడా రిజర్వేషన్లు కల్పించకపోవడం దారుణం ఇప్పటికైనా మా న్యాయమైన మా ఉద్యమ ఆకాంక్షలో భాగమైన బీసీ ఘనత చేపట్టి మనోభావాలను గుర్తించి బిఆర్ఎస్ బీసీ ఘనంగా చేపట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నాం బీసీ గణనతోనే బీసీల సాధికారిక సాధ్యమా అన్న విషయం ప్రభుత్వం విస్మరించరాదు అని విజ్ఞప్తి చేస్తున్నాం లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సంఘుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య శ్రీపతి రాములు రసమల్ల కుమార్ బొడెంకి మహేష్ అరెందుల రాజేశం బోరే శేఖర్ చంద్రగిరి చెంద్రమౌలి గగ్గరి రాజన్న గొడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు

ప్రమాదం లో గాయపడినవారిని పరామర్శించిన కుందూరు జయ్ వీర్ రెడ్డి



పతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజకవర్గం

అనుముల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన మద్దెల శీనయ్య బొమ్మెరపోయిన కుమార్ ప్రమాదంలో గాయపడగా నల్గొండ పట్టణ కేంద్రంలో సంకల్ప ఆసుపత్రిలో పరామర్శించి, కుటుంభానికి ధైర్యం చెప్పిన లినాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయ్ వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





-జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు పకడ్బందీగా నిర్వహించాలి
- జనగామ జిల్లా కలెక్టర్ సి.హెచ్ శివలింగయ్య
- ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ సుహాసిని

ప్రతినిధి/జనగామ/కొడకండ్ల/జనగామ రూరల్:

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ జిల్లాలోని కొడకండ్ల మండలం రామవరం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న పోలింగ్ కేంద్రం నెంబర్ 121,122,123,124, మొండ్రాయి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రం నెంబర్, 174,175,176,కేంద్రాలనుశుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు,విద్యుత్తు, టాయిలెట్స్,ర్యాంపు, కావలసిన ఫర్నిచర్ తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.అనంతరం మొండ్రాయి గ్రామంలో జిల్లా సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును తనిఖీ చేసి సీసీ టీవీలను రికార్డులను పరిశీలించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం పకడ్బందీగా వాహనాల తనిఖీ నిర్వహించాలని పూర్తి వివరాలు నమోదు చేయాలని నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్,తహసిల్దార్ అంజయ్య,తదితరులు ఉన్నారు.

జనగామ మండలంలోని షామీర్ పేట్ గ్రామంలో.....

వానాకాలంకు సంబంధించి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించడం జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని తేమశాతం 17% ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప,డిపిఎం రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులే బీఆర్ఎస్ కు రక్ష





షాద్ నగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి వై. అంజయ్య యాదవ్
బూర్గులలో కదిలిన గులాబీ దండు
బూర్గుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్
రంగా రెడ్డి జిల్లా బ్యూరో, ఆర్.ఆర్ గౌడ్

షాద్ నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉంటాయని వచ్చే ఎన్నికల్లో గులాబీ పార్టీ మరోసారి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ దీమా వ్యక్తం చేశారు. ఫరూక్నగర్ మండలం బూర్గులలో గులాబీ దండు కదిలింది. ఎమ్మెల్యే అంజన్న ఎన్నికల ప్రచారానికి వాడవాడలా గులాబీ జెండాలు కదంతొక్కాయి. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే అంజయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్లుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని కోట్లది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశామని అన్నారు టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అభివృద్ధి మంత్రాన్ని జపిస్తుందని ప్రజలకు చేయూతని ఇస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు భారీ మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజన్న గులాబీ శ్రేణులకు గ్రామస్తులు భారీ స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా అంజయ్య యాదవ్ గెలుపొందిన నాటి నుండి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానిక శ్రేణులు ప్రజలకు వివరించారు. రూ. 49 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, అంతర్గత మురుగుకాలువల నిర్మాణం పనులు. రైతు బంధు లబ్ధిదారులు 1500 మంది, 2.42 కోట్లు. రైతు రుణమాఫీ లబ్ధిదారులు 1453 మంది, 7.6 కోట్లు. రైతు భీమా లబ్ధిదారులు 11 మంది, 55 లక్షలు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులు 99 మంది, 99.02 లక్షలు. శ్మశానవాటిక నిర్మాణము కోసం 12.60 లక్షలు, క్రీడా ప్రాంగణం ఏర్పాటు. ఆసరా పింఛన్ ధ్వారా 370 మందికి ప్రతి నెల 8.2 లక్షలు పంపిణీ. చిలకమర్రి నుండి బూర్గుల రోడ్డు నిర్మాణం కోసం 4.65 కోట్లు మంజూరు, బి. టీ మరమత్తులు 4.15 కోట్లు 1.28 కోట్లు వ్యయంతో మిషన్ భగీరథ ద్వారా 1 ట్యాంకు నిర్మాణంతో 664 ఇండ్లకు త్రాగునీటి సరఫరా. రైతు వేదిక 22 లక్షల తో నిర్మాణము. మిషన్ కాకతీయ ద్వారా 4.67 లక్షలతో గోపిగకుంట చెరువు, కొత్తకుంట చెరువు 28.63 లక్షలు, తుంబరాల కుంట 23.07 లక్షలు, 9.92 లక్షలతో అంగడికుంట చెరువు, 11.62 లక్షలతో జలకుంట చెరువు పూడికతిత పనులు.. బి.సి కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం 15 లక్షలు, 10 లక్షలతో ఎస్సి కమ్యూనిటీ భవనం, 5 లక్షల తో ఎస్సీ కమ్యూనిటీ భవనం తిమ్మనగుడలో, కబ్రస్థాన్ కాంపౌండ్ వాల్ 5లక్షలతో, ముదిరాజ్ కమ్యూనిటీ భవనం 5 లక్షలు నిర్మాణము ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన కారుగుర్తు పార్టీకి అండగా ఉంటూ కారుగుర్తుకు ఓటు వేసి మరొక్కసారి ఆశీర్వదించాలి, అభివృద్ధిని కొనసాగిద్దామని ఈ సందర్భంగా ప్రజలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ కోరారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించడంతో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమైనది

గద్వాల టౌన్....

ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవిఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.

జిల్లా కేంద్రంలోని ఐ డీ ఓ సీ సమావేశం హాలు నందు మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ల తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఈవీఎం, వి వి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని చున్నంగా చదివి తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు.

ఎన్నికలకు ముందు రోజు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ నిర్వహించి, మాక్ పోల్ సర్టిఫికేషన్ పొందాలని, అనంరతం కంట్రోల్ యూనిట్ లో నమోదైన మాక్ ఓటింగ్ ను అన్నింటిని రద్దు చేసి మళ్లీ జీరో వచ్చిన తర్వాతనే కంట్రోల్ యూనిట్ ను ఉదయం 7 గంటల నుండి పోల్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలనీ, ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేసిన కొత్త నిబంధనలు ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండరాదని అన్నారు. పోలింగ్ సందర్భంగా చేయాల్సిన విధులు ,చేయకూడని వాటిపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్పూర్తి అయ్యే వరకు వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ప్రతి పి ఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్కుడ్ కాపీ, పిఓ,ఏపిఓ డైరీ, వారి విధులు ,పోలింగ్ కేంద్రం బయట తీసుకోవలసిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం ,వివి ప్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదివి తెలుసుకోవాలని, పి పి టి ద్వారా వివరించారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ లు శిక్షణ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయడం జరుతుందని, అన్నారు. కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వి వి ప్యాట్ల పై మాక్ పోల్ నిర్వహించే విదానాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, అలంపూర్ ఎన్నికల నోడల్ అధికారి ఆర్డీవో చంద్రకళ, మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



శనివారం 28 అక్టోబర్ 2023

మన రాష్ట్రం మన వార్తలు తెలంగాణ వార్త



భారత్‌లో టాటా ఐఫోన్లు తయారీ

• తైవాన్ కంపెనీ విస్ట్రాన్‌ను కొనుగోలు • ఐఫోన్లు తయారీలో మొదటి ఇండియన్ కంపెనీ • విదేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతులు



ముంబై : టాటా గ్రూప్ దేశీయంగా ఐఫోన్ల తయారు చేయనుంది. ఐఫోన్లు తయారు చేసే మొదటి ఇండియన్ కంపెనీగా టాటా గ్రూప్ నిలువనుంది. త్వరలోనే టాటా గ్రూప్ ఐఫోన్లను తయారు చేయనుంది. ఐఫోన్లను దేశీయ మార్కెట్‌తో పాటు, ఇక్కడి నుంచి ఎగుమతులు కూడా జరుగుతాయి. ఈ విషయాన్ని కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా శుక్రవారం నాడు అధికారికంగా ప్రకటించారు. తైవాన్ సంస్థ విస్ట్రాన్‌కు చెందిన కర్నాటక ప్లాంట్‌ను టాటా గ్రూప్ కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రూప్‌ను కొనుగోలు చేసినందుక ు, ఐఫోన్ల తయారీని చేపట్టినందుకు ఆయన టాటా గ్రూప్‌కు అభినందనలు తెలిపారు. విస్ట్రన్ గ్రూప్ దేశానికి అందించన సేవలను కూడా మంత్రి అభినందిం చారు. యాపిల్ కంపెనీ ఇండియా నుంచి గ్లోబల్ సప్లయ్ చైన్‌ను ప్రారంభించనుం దని ఆయన తెలిపారు. టాటా ఎలక్ట్రాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టీఈపీఎల్)తో విస్ట్రాన్ ఇన్ఫోకా మ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ 100 శాతం వాటాల కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేసేందు కు విస్ట్రన్ బోర్డు, విస్ట్రన్ అనుబంధంగా ఉన్న ఎస్ఎంఎస్ ఇన్ఫోకామ్ (సింగపూర్), విస్ట్రన్ హాంకాంగ్ లిమిటెడ్‌లు ఆమోదించా యి. ఈ డీల్ విలువ సుమారుగా 125 మిలియన్ డాలర్లుగా ఉంది. కర్నాకలోని విస్ట్రన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టితో తీసుకు వచ్చిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) స్కీమ్ వల్ల మన దేశం స్మార్ట్ ఫోన్ల తయారీ కేంద్రంగా, ఎగుమతులకు విశ్వసనీయ కేంద్రంగా మారిందని మంత్రి చంద్రశేఖరన్ తెలిపారు. తాజాగా టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలో ఐఫోన్ల తయారు చేయడంతో పాటు, ఇక్కడి నుంచే ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయడం ప్రారంభిస్తుందని ఆయన ట్వీట్ చేశారు. దేశంలో గ్లోబల్ ఎలక్ట్రానిక్ బ్రాండ్స్ తయారీని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం విస్ట్రాన్ ప్లాంట్‌లో ఐఫోన్ 14 మోడల్‌ను అసెంబ్లింగ్ చేస్తున్నారు. ఈ కంపెనీలో 10 వేల మంది పని చేస్తున్నారరు. ప్రభుత్వం ఇస్తున్న పీఎల్ఐ పథకం కింద ఇస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని 2014 మార్చి నాటికి 1.8 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను సరఫరా చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది నాటికి ఉద్యోగుల సంఖ్యను కూడా మూడు రెట్లు పెంచుకోవాలని విస్ట్రాన్ నిర్ణయించింది. టాటా గ్రూప్ ఈ కంపెనీని పూర్తిగా కొనుగోలు చేసినందున ఈ లక్ష్యాలను నెరవేర్చనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

వామ్మో...ఉల్లి

• సామాన్యులకు అందకుండాపోతున్న ధర • దేశ వ్యాప్తంగా అదే పరిస్థితి • తీవ్రమైన కొరతే ప్రధాన కారణం • తెలుగు రాష్ట్రాల్లో కిలో రూ.60కి చేరువలో • అదుపు కోసం రంగంలోకి నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : నిన్న మొన్నటి వరకూ బహిరంగ మార్కెట్లో అందరికీ అందుబాటులో ఉన్న ఉల్లి.. అంతలోనే ధర అదుపుతప్పి ప్రియమై పోయింది. సామాన్యులకు అందనంత స్థాయిలో రోజురోజుకూ ధరలు పెరిగిపోతున్నాయి. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదం టారు పెద్దలు.. అంటే వంటింట్లో ఉల్లికి అంతటి ప్రాధాన్యత ఉంది. ఉల్లిగడ్డ లేకుండా రోజు గడవడంటే అతిశయోక్తి కాదు. అయితే ఉల్లి మళ్లీ ఘాటెక్కుతోంది. ధర రికార్డుస్థాయిలో పెరుగుతోంది. మొన్నటి వరకు టమాటా ధరలతో ఇబ్బంది పడిన పేద, మధ్య తగరతి ప్రజలను ఇప్పుడు ఉల్లి కన్నీళ్లు పెట్టించే పరిస్థితి నెలకొంది. నెల క్రితం వరకు వందకు 5-6 కిలోలు అమ్మగా, ఇప్పుడు కిలో రూ.60 నుంచి రూ.70 పలుకుతోంది. ఇది రైతుబజార్ ధర మాత్రమే రిలైట్ మార్కెట్లో మరో రూ.10 అదనంగా చెల్లించా ల్సిన పరిస్థితి. దీంతో కోయకుండానే ఉల్లి ధరలు సామాన్యులచే కంటతడి పెట్టిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉల్లిపాయ ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. రిటైల్ మార్కెట్‌లో ఒకేసారి 57 శాతం ధర పెరగడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతు న్నారు. ప్రస్తుతం దేశీయంగా చాలా ప్రాంతాల్లో కిలో ఉల్లి పాయలు 50 నుంచి 60 రూపాయలు పలుకుతున్నాయి. రానున్న రోజుల్లో మరింత పెరగవచ్చని అంచనా. గత ఏడాది ఇదే సమయంలో కిలో ఉల్లిపాయలు 30 రూపాయలుండగా ఇప్పుడు ప్రాంతాన్ని బట్టి కిలో ఉల్లి ధర రూ.50 నుంచి రూ.70 మధ్య పలుకుతోంది. తాజాగా శుక్రవారం ఢిల్లీలో కిలో ఉల్లిపాయలు కొన్ని చోట్ల రూ.50, మరికొన్ని చోట్ల రూ.55, వీవీఐపీలు ఉండే ప్రాంతాల్లో కిలో రూ.70 వరకు ధర పలికింది. ఏపీ, తెలంగాణలో పలు నగరాలు, పట్టణాల్లో సరాసరిగా కిలో రూ.60గా ఉంది. తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగా ఉల్లి ధరల పరిస్థితి ఇదే. రోజురోజుకూ ఉల్లి ధరలు మరింతగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

నవంబర్‌లో ఖరీఫ్ పంట అందుబాటులోకి..

నవంబర్ రెండో వారం వరకు ఉల్లి ధర పెరుగుతూనే ఉంటు ఒదని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. కిలో ధర రూ.100 వరకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. నవంబర్ రెండో వారంలో కొత్త పంట చేతికి వచ్చే అవకాశం ఉండడంతో అప్పటి నుంచి ధరలు కాస్త తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. అప్పటి వరకు పేద, మధ్య తరగతిపై భారం తప్పద ని అంటున్నారు.

ఉల్లి ధరలు పెరగడానికి కారణలివే

వాతావరణంలో ఈసారి చాలా మార్పులు చోటుచేసు కున్నాయి. ఫలితంగా ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి నాట్లను వేయడంలో ఆలస్యమైంది. ఫలితంగా ఇప్పటికే చేతికి అందాల్సిన పంట అందలేదు. అటు రబీలో పండించిన స్టాక్ దాదాపుగా అయిపోయింది. డిమాండ్, సప్లై చైన్ దెబ్బతినడంతో ఉల్లి ధరలు పెరిగి పో తున్నాయి. అటు హోల్ సేల్, ఇటు రిటైల్ రంగంలో సైతం ఉల్లి ధరలు ఆకాశా న్నంటుతున్నా యి. 2023-24 ఆర్థిక సంవత్స రానికి ఎన్సీసీఎఫ్, నాఫెడ్ కలిసి 5 లక్షల టన్నుల ఉల్లిని నిల్వ చేసింది. రానున్న రోజుల్లో మరో 2 లక్షల టన్నుల ఉల్లి నిల్వ చేసేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. ఈ ఉల్లినే ఇప్పుడు వివిధ రాష్ట్రాలకు తరలిస్తున్నారు.

మార్కెట్‌కు తగ్గిన సరఫరా..

దిగుబడి పడిపోవడంతో మార్కెట్‌కు వచ్చే ఉల్లి బాగా తగ్గింది. పక్షం రోజులుగా నిల్వ ఉంచిన ఉల్లిపాయలనే విక్రయించిన వ్యాపారులు, మార్కెట్‌కు సరఫరా నిలిచిపోవడంతో ఉన్న నిల్వలను బ్లాక్ చేశారు. ధర పెంచి విక్రయిస్తున్నారు. మరోవైపు ఈ పెరుగుదల మరో పక్షం రోజుల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

భారీ వర్షాల ఎఫెక్ట్

దేశంలో అతిపెద్ద ఉల్లి మార్కెట్ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలే. ఆరు నెలల క్రితం ఉల్లిరైతులు మహారాష్ట్రలో మద్దతు ధర కోసం ఉద్యమించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ధర భారీగా పతనం కావడంతో ఆందోళన చేశారు. కానీ ప్రస్తుతం ఉల్లిరైతు మోములో ఆనం దం వెల్లివిరుస్తోంది. కానీ సామాన్యుడి కంట్లో నీళ్లు తిరుగుతు న్నాయి. కర్ణాటక, మహారాష్ట్రలో ఈ ఏడాది భారీ వర్షాలు కురవడం తో ఉల్లి పంటలు దెబ్బతిని దిగుబడి గణనీయంగా తగ్గిం ది. ఫలితంగా బహిరంగ మార్కెట్‌లో వాటికి కొరత ఏర్పడింది. దాని కారణంగా ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

తెలుగు రాష్ట్రాల్లోనూ తగ్గిన సాగు విస్తీర్ణం

తెలుగు రాష్ట్రాలు అయిన ఆంధ్ర, తెలంగాణ లోని కర్నూల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, చేవెళ్లలో ఉల్లి పంట ఎక్కువ గా సాగుచేస్తారు. అయితే నీటి వసతి పెరగడంతో ఇక్కడి రైతులు కూడా ఉల్లిసాగును తగ్గించారు. వరి సాగుకు మొగ్గు చూపుతు న్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లోనూ ఉల్లి సాగు విస్తీర్ణం, ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. నిత్యం 80 నుంచి 100 లారీల ఉల్లి ఉత్పత్తి కావాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 20 లారీలు మాత్రమే ఉత్పత్తి అవుతోంది.

కొరత తీర్చేందుకు చర్యలు

ఉల్లి ధరలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల కు నిల్వ ఉంచిన ఉల్లిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం ది. నిల్వ ఉంచిన ఉల్లిని ధరలు ఎక్కువగా ఉండే ప్రాంతాల కు తరలించే ప్రక్రియను ఆగస్టులోనే ప్రారంభించామని, ఇప్పటి వరకూ 22 రాష్ట్రాలకు 1.7 లక్షల టన్నుల ఉల్లిని సరఫరా చేశామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి తెలిపారు. నేషనల్ కో ఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్సీసీఎఫ్), నేషనల్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) ఆధ్వర్యంలో రిటైల్ ఉల్లి అమ్మకాల్ని చేపడుతున్నారు.

జియోశాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సేవలు



న్యూఢిల్లీ : దేశంలో తొలి ఉపగ్రహ ఆధారిత ఫైబర్ సర్వీసెను విజయవంతంగా అమలు చేసినట్లు రిలయన్స్ జియో శుక్ర వారం నాడు ప్రకటించింది. దేశంలో ఇప్పటి వరకు ఇంటర్నెట్ లేని ప్రాంతాలకు దీని ద్వారా వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించనున్నట్లు తెలిపింది. జియోస్పేస్ ఫైబర్‌గా పిలుస్తున్న ఈ సర్వీస్‌ను భారత మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో రిలయన్స్ జియో విజయ వంతంగా ప్రదర్శించింది. జియో ఇప్పటికే భారత్‌లో 45 కోట్ల మంది కస్టమర్లకు ఫిక్స్‌డ్ లైన్, వైర్‌లెస్ మార్గాల ద్వారా వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అంది స్తోంది. ప్రతి ఇంటికి డిజిటల్ సేవలను అందించాలన్న లక్ష్యంతో జియో ఫైబర్, జియో ఎయిర్ ఫైబర్ వంటి బ్రాడ్ బ్యాండ్ సర్వీసులను ప్రారంభించింది. తాజాగా ఇప్పుడు జియో స్పేస్ ఫైబర్ సేవలను ప్రారంభించింది. ఇప్పటికే ఎలాంటి జాప్యం లేని, వేగవంతమైన ఇంటర్నెట్‌ను, ఎంటర్ టైన్‌మెంట్ సేవలను ప్రాంతాలతో సంబంధం లేకుండా అందిస్తున్నట్లు పేర్కొంది. తాజా శాటిలైట్ నెట్‌వర్క్‌తో జియో ట్రూ5జీ సేవలు కూడా దేశంలోని ప్రతి ప్రాంతానికి అందుతాయని వివరించింది. తాజా మీడియం ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ టెక్నాలజీ కోసం జియో ఎస్ఈఎస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. గిగాబిట్ స్పేస్ నుంచి ఫైబర్ తరహా సేవలను అందించగల ఎంఈఓ ఉపగ్రహాల కూర్పు ఇదొక్కటేనని తెలిపింది. దీని ద్వారా జియోకు ఎస్ఈఎస్ కు చెందిన ఓ3బీ, ఓ3బీ ఎంపవర్ శాటిలైట్ల నెట్‌వర్క్‌కు యాక్సెస్ లభిస్తుందని తెలిపింది. దీంతో దేశవ్యాప్తంగా అత్యంత కచ్చితత్వంతో ఈ అత్యాధునిక సాంకేతికతతో బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తున్న ఏకైక సంస్థగా జియో నిలుస్తుందని తెలిపింది. జియో స్పేస్‌ఫైబర్ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఇప్పటికే నెట్‌వ ర్క్‌లో గుజరాత్ గిర్, ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా, ఒడిశాలోని నవరంగాపూర్, అసోంలోని ఓఎన్జీసీ జోర్హట్ వంటి మారుమూల ప్రాంతాలను చేర్చినట్లు జియో తెలిపింది. భారత్‌లో లక్షలాది ఇళ్లు, వ్యాపారాలకు జియో బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించామని పేర్కొంది. ఇప్పటి వరకు ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్న వారికి జియో స్పేస్‌ఫైబర్ ద్వారా సేవలను విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. జియో స్పేస్ ఫైబర్‌తో ఎవరైనా, ఎక్కడి నుంచైనా కొత్త డిజిటల్ సమాజంలో చేరి గిగాబిట్ యాక్సెస్‌తో ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, విద్య, ఆరోగ్య, వినోదాత్మక సేవలను పొందవచ్చని రిలయన్స్ ఇన్ఫోకామ్ ఛైర్మన్ ఆకాశ్ అంబానీ తెలిపారు. ఇది పని చేసే తీరును ఆయన ప్రధాన మంత్రికి వివరించారు.

నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా అంబానీ వారసులు



ముంబై : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ వారసులు ఈశా అంబానీ, ఆకాశ్ అంబానీ, అనంత్ అంబానీలను కంపెనీలో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా నియమిస్తూ చేసిన తీర్మానానికి కంపెనీ వాటాదారులు ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని రిలయన్స్ శుక్రవారం నాడు స్టాక్ ఎక్స్చేంజ్ ఫైలింగ్‌లో తెలిపిం ది. కంపెనీ 46వ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ముఖేష్ అంబానీ తన వారసత్వ ప్రణాళికను వెల్లడించిన విషయం తెల్సిందే. ఈ ముగ్గురు పిల్లలు వ్యాపార నిర్వహణ బాధ్యతలను స్వీకరించను న్నారని ఆ సమ యం లో ముఖేష్ అంబానీ ప్రకటించారు. ఈశా, ఆకాశ్‌ల నియా మకానికి 98 శాతం ఓట్లు లభించినట్లు రిలయన్స్ తెలిపింది. అనంత్ అంబా నీకి 92.75 శాతం ఓట్లు లభించాయి. వీరి నియామకాన్ని ఆమోది స్తూ కంపెనీ బోర్డు ఆగస్టులో తీర్మానం చేసింది. ఈ నియా మకాలకు కంపె నీ షేర్ హోల్డర్ల అనుమతి కూడా లభించడంతో వారు నాన్- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించడం లాంఛ నమైంది. ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ బోర్డు డైరెక్టర్‌గా వైదొలిగారు. గత సంవత్సరం రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమి టెడ్ ఛైర్మన్‌గా ఆకాశ్ అంబానీ బాధ్యతలు తీసుకు న్నారు. జియో ప్లాట్‌ఫా మ్స్‌కు ఇన్ఫోకామ్ అనుబంధ సంస్థగా ఉంది. ప్లాట్‌ఫామ్స్ మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ జియో ప్లాట్‌ఫా మ్స్‌లో గూగుల్, మెటా వంటి సంస్థలకు వాటాలు ఉన్నాయి. ఈశా అంబానీ రిలయన్స్ రిటైల్ బాధ్యతలను తీసుకున్నారు.

వచ్చే నెల నుంచి ఎయిర్‌టెల్
వన్‌వెబ్ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు

ప్రకటించిన ఛైర్మన్ సునీల్ మిత్తల్

న్యూఢిల్లీ : వన్‌వెబ్ శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు వచ్చే నెల దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయని భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిత్తల్ తెలిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని ప్రకటిం చారు. గత సంవత్సరం ఎయిర్‌టెల్ 5జీ సేవలు ప్రారంభించిందని, ఇప్పటి వరకు 5 వేల నగరాలు, పట్టణాలు, 20 వేల గ్రామాల్లో సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వన్‌వెబ్ ప్రపం చంతో పాటు దేశానికి సేవలు అందించడానికి సిద్ధమైందని సునీల్ మిత్తల్ చెప్పారు. దీని ద్వారా దేశంలో ఏ మారుమూల ప్రదేశంలోనైనా, ఎవరైనా ఈ సేవలు పొందవచ్చన్నారు. వచ్చే నెల నుంచి ఈ సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన వన్‌వెబ్ లండన్‌కు చెందిన యూటెల్‌శాట్ కంపెనీలో విలీ నమైంది. విలీ న సంస్థలో ఎయిర్‌టెల్‌కు 21.2 శాతం వాటాతో అతి పెద్ద వాటాదారుగా ఉంది. భూ సమీప కక్ష్యలోని 618 శాటిలైట్ల ద్వారా వన్‌వెబ్ ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు అందిం చనుంది.

వోడాఫోన్ పెట్టుబడులు...

దేశవ్యాప్తంగా వోడాఫోన్ ఐడి యా 5జీ సేవల ప్రారంభం, 4జీ సేవల విస్తరణ కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నట్లు అదిత్యా బిర్లా ఛైర్మన్ కుమార్ బిర్లా చెప్పారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ నికర లాభం రూ.19,878 కోట్లు

ముంబై : రిలయన్స్ ఇండస్ట్రీస్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను శుక్రవారం నాడు ప్రకటించింది. వార్షిక ప్రాతిపదికన కంపెనీ నికర లాభం 29.7 శాతం పెరిగి, 19,878 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఆదాయం 1.2 శాతం పెరిగి 2,55,996 కోట్లుగా ఉంది. ఈ త్రైమాసికంలో కంపెనీ ఈబీఐటీడీఏ మార్జిన్ 390 బేసిస్ పాయింట్లు పెరిగి 17.5 శాతంగా ఉంది. ఇంధన మార్కెట్‌లో అస్థిరత ఉన్నప్పటికీ ఓ2సీ సెగ్మెంట్ పనితీరు సరఫరా, నియంత్రిత మార్కెట్ ఇంధన డిమాండ్‌లో బలమైన వృద్ధికి దారితీసిందని ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా రిలయన్స్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ తెలిపారు. కేజీడీ6 బ్లాక్ నుంచి ఉత్పత్తి పెరగడం, భారత ఆర్థిక వ్యవస్థకు ఇంధన పరివర్తకు వివులైన ఇంధనాన్ని అందించడం ద్వారా చమురు, గ్యాస్ బిజినెస్ వృద్ధి ప్రత్యేకంగా చెప్పుకోదగినదని ఆయన చెప్పారు. రిలయన్స్ జియో నికర లాభం 12 శాతం పెరిగి 5,058 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 9.9 శాతం పెరిగింది. అదే సమయంలో వ్యయం 9 శాతం పెరిగి 18,063 కోట్లుగా ఉన్నట్లు జియో తెలిపింది.



ఈ- కామర్స్ చెల్లింపుల్లో..
యూపీఐ హవా

తగ్గుతున్న డెబిట్ కార్డుల వినియోగం

న్యూఢిల్లీ : దేశంలో వినియోగదారులు ఎక్కువగా యూనిఫైయిడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారానే ఎక్కువ చెల్లింపులు చేస్తున్నారు. స్టోర్ షాపింగ్ చెల్లింపులు, ఆన్‌లైన్ కొనుగోలు చెల్లింపుల్లోనూ యూపీఐని కస్టమర్లు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో డెబిట్ కార్డుల వినియోగం రెండో స్థానానికి పరిమితమైంది. ముఖ్యంగా ఈ-కామర్స్ బిజినెస్ భారీగా పెరగడంతో డెబిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపులు గణనీయంగా తగ్గిపోవడా నికి ప్రధాన కారణంగా ఉంది. రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన వివరాల ప్రకారం ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా సెప్టెంబర్‌లో జరిగిన లావాదేవీల్లో సగానికి కంటే ఎక్కువగా 51 మిలియన్ల లావాదేవీల్లో యూపీఐ ద్వారా చెల్లింపులు జరిగాయి. గత సంవ త్సరం ఏప్రిల్‌లో ఆర్‌బీఐ ఈ-కామర్స్, ఆఫ్‌లైన్ మర్చం ట్ స్వైప్‌ల ను వేరు వేరుగా లెక్కించడం ప్రారం భించింది. ఈ సమ యంలో మొత్తం లావాదేవీల సంఖ్య 117 మిలియన్లుగా నమోదయ్యాయి.

భారీగా యూపీఐ చెల్లింపులు

గతసంవత్సరం ఏప్రిల్‌లో యూపీఐ ద్వారా 2.2 బిలియన్ లావాదేవీల ద్వారా 1.7 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 3.5 బిలియన్ యూపీఐ లావాదేవీల ద్వారా 2.54 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. 2023 సెప్టెంబర్‌లో 6.1 బిలియన్ యూపీఐ లావాదేవీల ద్వారా 3.96 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఆన్‌లైన్ చెల్లింపుల్లో డెబిట్ కార్డుల ద్వారా జరుగు తున్న చెల్లిం పులు తగ్గుతు న్నప్పటికీ, ఆఫ్‌లైన్‌లో స్టోర్స్‌లో ఈ కార్డుల స్వైపింగ్ మాత్రం పెద్దగా తగ్గలేదు. 2022 ఏప్రిల్‌లో 213 మిలియన్ల స్వైపింగ్ లావాదేవీలు జరి గాయి. ఈ సంవత్సరం ఏప్రి ల్ నాటికి 38 శాతం తగ్గి 132 మిలియన్ల లావాదేవీలు జరిగా యి. యూపీ ఐ చెల్లింపుల ప్రక్రియ తేలిక గా ఉండటం ఇందు కు ప్రధాన కారణమని మార్కె ట్ నిపుణులు చెబుతున్నా రు. కస్టమర్లు తమ కు నచ్చిన యాప్ ద్వారా యూపీఐ చెల్లింపులు తేలిగ్గా చేయవచ్చు.



క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు కూడా చాలా తక్కువ సమయంలో, తేలికగా పూర్తి చేయవచ్చు. డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపుల ప్రక్రియకు ఎక్కువ సమయం తీసుకుంటుంది. యూపీఐ చెల్లింపు లకు ప్రభుత్వం ఎలాండి ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేయకపోవడం వల్ల వ్యాపారులకు కూడా ఇది అనుకూలంగా ఉంది. ఇక క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు భారీగా ఉండటా నికి కొనుగోలు చేసిన వాటికి ఈఎంఐ సదుపాయం ఉండ టం సానుకూలంగా ఉంది. బ్యాంక్ లు కూడా క్రెడిట్ కార్డులను ప్రోత్సహిస్తున్నాయి. ఈఎంఐ లావాదే వీలపై స్వల్ప వడ్డీ వసూలు చేస్తు న్నాయి. కస్టమర్లు తమ వద్ద డబ్బు లు లేకున్నా క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేసి తరువాత చెల్లించే వెసులు బాటు ఉండటం మరో సానుకూల అంశం. ఈ వెసులుబాటు డెబిట్ కార్డులకు లేదు. ఫలితంగా యూపీఐ చెల్లింపుల తో పాటు, క్రెడిట్ కార్డుల ద్వారా కూడా లావా దేవీల పెరుగుతున్నాయి.

తగ్గిన డెబిట్ కార్డుల చెల్లింపులు

డెబిట్ కార్డుల ద్వారా జరిగిన చెల్లింపులు 2022 ఏప్రిల్‌లో 21,000 కోట్లుగా ఉంటే, ఇవి 23 శాతం తగ్గి ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో 16,127 కోట్లుగా నమోదయ్యాయి. అదే 2022 ఏప్రిల్‌లో యూపీఐ ద్వారా జరిగిన చెల్లింపులు 2.2 బిలియ న్లుగా ఉంటే, ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో ఇవి 6.1 బిలియన్‌కు పెరిగాయి. డెబిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపులు గణనీయంగా తగ్గిపోతున్నా యి. చిన్న మొత్తాలను కూడా యూపీఐ ద్వారానే వినియోగదారులు చెల్లిస్తున్నారు. పెద్ద మొత్తం లో చెల్లించాల్సివస్తే మాత్రం నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగిస్తున్నారు.

పెరిగిన క్రెడిట్ కార్డు చెల్లింపులు

డెబిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపులు తగ్గినప్ప టికీ, మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా జరుగుతు న్న చెల్లింపులు భారీగా పెరుగుతు న్నాయి. ప్రస్తుతం దేశంలో 93 మిలియన్ల క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డులను 50 మిలియన్ల మంది కస్టమర్లు ఉపయోగిస్తున్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో ఈ-కామర్స్ లావాదేవీల్లో క్రెడిట్ కార్డుల వినియోగం 22 శాతం పెరిగి 131 మిలియన్లకు చేరాయి. గత సంవత్సరం ఏప్రిల్‌లో ఈ లావాదేవీల సంఖ్య 07 మిలియన్లుగా ఉంది. ఈ లావాదేవీల ద్వారా గత సంవత్సరం ఏప్రిల్ లో 65,652 కోట్ల చెల్లింపులు జరిగితే, ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో ఇవి 92,878 కోట్లకు చేరాయి. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 114 మిలియన్ల లావాదేవీల ద్వారా 77,124 కోట్ల చెల్లింపులు జరిగాయి. డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు తగ్గుతున్నప్పటికీ క్రెడిట్ కార్డుల ద్వారా పెరుగుతున్నా యి. డెబిట్ కార్డుల ద్వారా 2022 ఏప్రిల్‌లో 117 మిలియన్ల లావాదేవీల ద్వారా 21,000 కోట్ల చెల్లింపులు జరిగాయి. సెప్టెం బర్ లో 100 మిలియన్ల లావాదేవీల ద్వారా 22,669 కోట్ల చెల్లింపులు జరిగాయి. ఈ సంవత్స రం సెప్టెంబర్‌లో 51 మిలియన్ల లావాదేవీల ద్వారా 16,127 కోట్లకు చెల్లింపులు తగ్గిపోయా యి.

అదరగొట్టిన మారుతీ సుజుకీ

80% పెరిగిన నికర లాభం



న్యూఢిల్లీ : దేశీయ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో సత్తా చాటింది. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో అంచనాలను మించి ఫలితాలను నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో కంపెనీ 3,716 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన నికర లాభంతో పోల్చితే ఇది 80.3 శాతం అధికం. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ లాభం 2061.5 కోట్లుగా ఉంది. అమ్మకాల్లో వృద్ధి, ఆపరేటింగ్‌తేయర ఆదాయాలు పెరగడం, కమొడిటీ ధరలు తగ్గడం వల్ల కారణాలతో లాభాలు పెరిగినట్ల కంపెనీ తెలిపింది. మారుతీ సుజుకీ కంపెనీ మొత్తం ఆదాయం కూడా భారీగానే పెరిగింది. ఈ త్రైమాసికంలో కంపెనీ 35,535.1 కోట్ల రూపాయల ఆదాయాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆదాయం 28,543.50 కోట్లుగా ఉంది. మారుతీ సుజుకీ ఈ త్రైమాసికంలో 5,52,055 యూనిట్లు అమ్మకాలు జరిపింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 5,17,395 యూనిట్లను విక్రయించింది. ఇందులో దేశీయంగా 4,82,71 యూనిట్లను విక్రయించగా, 69,324 యూనిట్లను ఎగుమతి చేసింది.



చిన్న కార్లకు మళ్లీ డిమాండ్: ఛైర్మన్

ఇండియన్ మార్కెట్‌లో చిన్న కార్లకు డిమాండ్ మళ్లీ తిరిగి వస్తుందని మారుతీ సుజుకీ ఛైర్మన్ ఆర్‌సీ భార్గవ అభిప్రాయపడ్డారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగంగా ఉండటం, ఆదాయాలు పెరగడంతో పెద్ద కార్లు ముఖ్యంగా ఎస్‌యూవీలకు డిమాండ్ ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దీని వల్ల ప్రస్తుతం చిన్న కార్ల అమ్మకాలు భారీగా తగ్గాయని, ఇది క్రమంగా పోతుందని, రానున్న రెండుమూడు సంవత్సరాల్లో మళ్లీ చిన్ను కార్లకు డిమాండ్ పెరుగుతుందని ఆయన చెప్పారు. గతంలో ఎన్నడూ లేనంగా ఎక్కువగా ఎస్‌యవీలకు డిమాండ్ పెరగడంతో మొత్తం కార్ల అమ్మకాల్లో 60 శాతంగా ఉన్న చిన్న కార్ల వాటా ప్రస్తుతం 30 శాతానికి తగ్గింది. దేశంలో 18 లక్షల మంది టూ వీలర్స్ యజమానులు రానున్న రోజుల్లో చిన్న కార్ల కొనుగోలుకు కస్టమర్లుగా ఉంటారని ఆయన చెప్పారు. రానున్న సంవత్సరాల్లో ఎంట్రీ లెవల్ కార్లకు క్రమంగా మళ్లీ డిమాండ్ పెరుగుతుందన్నారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహనాల సిగ్మెంట్ 5.5 శాతం వృద్ధి నమోదు చేస్తుందని అంచనా ఆయన అంచనా వేశారు. మారుతీ సుజుకీ 10 శాతం వృద్ధి సాధిస్తుందని చెప్పారు. వచ్చే సంవత్సరంలో అమ్మకాలు పెరుగుతాయని పరిశ్రమ భావించడంలేద న్నారు. ఎంట్రీ లెవల్ సిగ్మెంట్ కార్ల అమ్మకాలు పెరగకుండా, అధిక వృద్ధి నిలదొక్కుకోవడం సాధ్యం కాదన్నారు. గ్రామీణ మార్కెట్ నుంచి డిమాండ్, పట్టణ ప్రాంతాల కంటే 10-11 శాతం వరకు ఎక్కువగా ఉందన్నారు.

దేశంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. శాంతిభద్రతల చైనా తన ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి భారత వ్యతిరేక

తెలంగాణ ఎన్నికల వేళ...

సత్యం వధ... ధర్మం చెర!



విలువలకు నీళ్లొదిలి అక్రమార్కులు ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్న సమాజంలో ప్రజాస్వామ్యం అంటూ గగ్గోలు పెట్టేవారిని హేళనగా వెక్కిరిస్తూ వికటాట్టహాసం చెసిన వేళ.. సభ్య సమాజం బిక్క చచ్చిపోయింది! అధికారమే పరమావధిగా నైతిక విలువలకు నీళ్లొదిలి ప్రజాసేవకు అర్థం పరమార్థం మారిపోయిందేనంటూ సరికొత్త నిర్వచనం ఇస్తున్న అరాజకీయవాదులకు నవభారతం, అందులోనూ తెలంగాణ వేదికకావడం దురదృష్టకరం! ఎందరో దురంధరులకు ప్రాణం పోసిన ఆయా పార్టీలు నేడు ఇటువంటి కుక్కమూతి పిందెలకు పురుడు పోయడమే అత్యంత విషాదం! దురాగత, దురదృష్టకర, దుర్నీతి రాజకీయాలు పెడబొబ్బలు పెట్టడం నిశ్చేష్టుల్ని చేస్తోంది!

రాజకీయం అంటేనే చాణక్య నీతి! ...ఎవరూ కాదనరు. కాని, అందులో నైతిక, హార్థిక, సభ్య, సంప్రదాయాలే వేదికగా ఉండాలి. విలువల వలువల్ని ఒక్కొక్కటిగా తొలగించి జుగుప్సాకర నగ్న స్వరూపంతో విలయ తాండవం చేస్తూ అసలు రాజకీయం అంటేనే వెగటు పుట్టించే విధంగా జరుగుతున్న, జాతిని ఉద్వేదపరుస్తున్న, ఘటనలు ప్రజాస్వామ్య పరువును పుట్టనిలువుగా పాతరేశాయి! నిస్సిగ్గుగా, నిస్సంకోచంగా, నగ్నాటులేకుండా యదేచ్ఛగా, తెంపరితనంగా, వెరపులేకుండా బజారున పడి తాము చెప్పిందే వేదం, చేసిందే శరణ్యం అన్నట్టు జనాన్ని హీనైరలకంటే హీనంగా పరిగణించడం అధమాతి అధమం!

తెలంగాణలో భాజపా ఒక రాజకీయ పార్టీవలెనే అధికారం చేజిక్కించుకోవడానికి శతథా ప్రయత్నించి చింది... ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే బలమైన నాయకులను ఆకర్షించింది...రాజకీయ ఎత్తులు,పైఎత్తులు వేసింది. కొన్ని ఉప ఎన్నికల్లోనూ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ సత్తా చాటి అధికార భారాస పార్టీకి తామే ప్రత్యామ్నాయమని నిరూపించుకునే ప్రయత్నం చేసింది. ఇక్కడి వరకూ రాజకీయం సజావుగానే సాగింది. ప్రజలు ఆసక్తిగానే గమనించారు. ఇక ఇక్కడి నుంచే రాజకీయ కుత్సిత ఎత్తుగడలు మొదలయ్యాయి!

> **కర్నాటక ఎన్నికల ఫలితాలతో డీలా పడిన భాజపా తప్పు మీద తప్పు చేయడంతో మరింత కునారిల్లింది. కాంగ్రెస్ మళ్లీ భారాస ప్రధాన ప్రత్యర్థిగా మారింది. మరి తాము పన్నిన పన్నాగంలో చివరి అంకం కూడా పోషించాలి కదా! అందుకే రాజగోపాల రెడ్డి తొలి పాత్రతో పాటు క్లైమాక్స్‌లో కూడా అంతే స్థాయిలో నిర్లజ్జగా నటించేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ బలంగా ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడమే తన ధ్యేయమన్నట్టు చెప్పారు. పైగా, దానికి భారాస అధినేత కేసీఆర్‌ను తన ప్రత్యర్థిగా అభివర్ణించుకున్నారు. ఆయన్ని ఇంటికి సాగనంపడానికే తాను కండువాలను మారుస్తున్నట్టు చెప్పుకొచ్చారు. తాము రేవంత్‌కు బానిసలమా? అసమర్థ కాంగ్రెస్ తమకు ఏమాత్రం షెల్టర్ కాదన్న రాజగోపాల్, అప్పుడేదో ఆవేశంలో మాట్లాడినట్టు చెప్పుకొచ్చారు. వినేవాళ్లు వెర్రిబాగులోళ్లన్నట్టు వ్యవహరించారు!**

రాష్ట్రంలో ముతా సంస్కృతిలో మునిగి తేలుతున్న కాంగ్రెస్‌లోకి రేవంత్ రెడ్డి వచ్చారు. సారథ్య బాధ్యతలను ఆయనకు అప్పగించారు. దీన్ని కూడా ఎవరూ కాదనలేరు... అభ్యంతరమూ లేదు... ముతా నాయకులకు తప్ప! అయితే, ఇక్కడే ప్రజాస్వామ్యాన్ని నడి బజారులో నిలువునా ఖూనీ చేసే కుట్రలకు తెరలేచిందని పరిశీలకులు ఇప్పుడు విశ్లేషిస్తున్నారు. అప్రతిహతంగా సాగుతున్న భాజపాకు ముకుతాడు వేయడం కాదు... ఏకంగా ప్రజల్లో పలచన చేసే వికృత రాజకీయానికి, దుస్సంప్రదాయానికి ద్వారాలు తెరుచుకున్నాయని వారు చెబుతున్నారు.

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇందులో ప్రధాన పాత్ర పోషించారని వారి వాదన. తెరలేచిన తర్వాత ఇక ఒక్కొక్క అధ్యాయం ఒక ప్రణాళిక ప్రకారం సాగాయి. వీటన్నిటి ముందుగా రేవంత్ రెడ్డిపై అనరాని, వినరాని మాటలతో విరుచుకుపడ్డారు. ఇటు రేవంత్ కూడా అంతే స్థాయిలో స్థాయి మరిచి భాషా ప్రావీణ్యం చూపారు! కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నాయకత్వ పటిమపైనే చివరకు రాజగోపాల్ దండెత్తారు. కాంగ్రెస్ అంటేనే ఏమీ సాధించలేని అసమర్థ పార్టీ అని వాక్రుచ్చారు. బలమైన నాయకులను హస్తం అధిష్టానం భరించలేదని ఎగిరిపడ్డారు.

దీంతో అప్పటికే భారాసను గద్దె దించాలన్న ఏకైక లక్ష్యంతో యువతను ఉర్రూతలూగిస్తూ ముందుకు ఉరుకుతున్న బండి సంజయ్ సారథ్యంలోని రాష్ట్ర భాజపా దృష్టిని రాజగోపాల్ రెడ్డి ఆకర్షించగలిగారు. ఇంకేముంది? కాంగ్రెస్ ఎత్తుగడ పారింది! భాజపాలోకి రాజగోపాల్ రెడ్డి కోవర్ట్ రూపంలో ప్రవేశించారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా, వ్యక్తిగతంగా కూడా వేలాది కోట్ల కాంట్రాక్ట్‌ను చంద్రగుప్తుడి రూపంలో కొల్లగొట్టారని కూడా చెబుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసి మళ్లీ భాజపా అభ్యర్థిగా రాజగోపాల్ పోటీ చేయడం, ముందుగా అనుకున్నట్టే ఓడిపోవడం... కాదు, కాదు భాజపాను ఓడించడం జరిగిపోయాయి! అంతకుముందు జరిగిన దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో అయిదు వేల లోపే ఓట్లను సాధించిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోసరైన అభ్యర్థి లేకుండానే పాతిక వేలకు పైగా ఓట్లను సాధించడమే ఆశ్చర్యకరం. దీనివెనుక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దల పన్నాగం ఉందని తేటతెల్లమవుతోందని రాజకీయ పండితులు స్పష్టం చేస్తున్నారు.

ఆతర్వాత...కర్నాటకఎన్నికలఫలితాలతో డీలా పడినభాజపా తప్పు మీద తప్పు చేయడంతో మరింత కునారిల్లింది. కాంగ్రెస్ మళ్లీ భారాస ప్రధాన ప్రత్యర్థిగా మారింది. మరి తాము పన్నిన పన్నాగంలో చివరి అంకం కూడా పోషించాలి కదా! అందుకే రాజగోపాల రెడ్డి తొలి పాత్రతో పాటు క్లైమాక్స్‌లో కూడా అంతే స్థాయిలో నిర్లజ్జగా నటించేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ బలంగా ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడమే తన ధ్యేయమన్నట్టు చెప్పారు. పైగా, దానికి భారాస అధినేత కేసీఆర్‌ను తన ప్రత్యర్థిగా అభివర్ణించుకున్నారు. ఆయన్ని ఇంటికి సాగనంపడానికే తాను కండువాలను మారుస్తున్నట్టు చెప్పుకొచ్చారు. తాము రేవంత్‌కు బానిసలమా? అసమర్థ కాంగ్రెస్ తమకు ఏమాత్రం షెల్టర్ కాదన్నరాజగోపాల్, అప్పుడేదో ఆవేశంలో మాట్లాడినట్టు చెప్పుకొచ్చారు. వినేవాళ్లు వెర్రిబాగులోళ్లన్నట్టు వ్యవహరించారు!

ఈ మొత్తం ఎపిసోడ్‌లో తీవ్ర మనోవేదనకు గురవుతోంది మాత్రం కాంగ్రెస్ కేడర్! త్యాగనిరతితో... నిస్వార్థ సేవతో... నిజాయితీ అజెండాతో జెండా భుజాన మోసే కార్యకర్త గోడు పెడచెవిన పెడుతున్న తీరు నిష్కళంక రాజకీయాలకు నిప్పే! అక్రమార్క రాజకీయులు చెరబట్టిన ప్రజాస్వామ్యంలో, వలస నేతలు, అకృత్య బలాఢ్యులు, వికృత విన్యాసాలు చేస్తున్న వేళ... అసలు సిసలు కార్యకర్తల వేదన తీర్చేదెవరు? ఆర్చేదెవరు! ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఇదే దుస్థితి కొనసాగితే ఎంతటి మహాచరిత్ర కలిగిన పార్టీ అయినా చరిత్రలో కలిసిపోవడం తప్పదని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

రాజకీయం ఇంతలా భ్రష్టు పట్టింది కాబట్టే ప్రజాభిమానం కోల్పోయింది. నేతలంటేనే వెగటు పుట్టింది. పార్టీలంటేనే అపహాస్యం పాలవుతున్నాయి. ఈ పరిస్థితికి ఇటువంటి అకృత్య నేతలే కారణమని రాజకీయ పండితులు, సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ద్వంద్వనీతి, అవినీతి, అరాజకీయ, అప్రజాస్వామ్య రాజకీయ నాయకులకు ఓటు రూపంలో పలుగురాళ్లతో నలుగు పెట్టాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మళ్లీ గర్వంగా తలెత్తి ప్రకాశిస్తుందని విశ్లేషిస్తున్నారు.

- పసునూరి భాస్కర్

గోండుల ఉద్యమ వీరుడు కొమురం భీమ్

నేడు వర్థంతి

ఎక్కడ పీడన ఉంటుందో అక్కడే సేచ్చా హక్కుల కోసం గొంతుక లేస్తుంది. ఎక్కడ అణిచివేత ఉంటుందో అక్కడే తిరుగుబాటు మొదలవుతుంది. ఎక్కడైతే నియంతృత్వం ఉంటుందో అక్కడే నిజమైన నాయకత్వం పురుడుపోసుకుంటుంది. 'జల్ జంగల్ జమీన్' అనే నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరుడు కొమురం భీమ్. ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్. స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క భీమ్. పోరాట పంథానే చివరకు సరైన మార్గమని, అదే జాతి ప్రజలను విముక్తిచేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసీ పోరాట యోధుడు.



ఆదిలాబాద్ అడవుల్లో భీమ్ పోరాటం జరిగి డెబ్భై రెండు ఏళ్లు పూర్తి కావస్తున్నది. ఇప్పుడు ఒక ప్రత్యేక సందర్భంలో భీమ్ వర్థంతిని ఆదివాసీ సమాజాలు జరుపుకుంటున్నాయి. అస్తిత్వ ఉద్యమాలు కొనసాగుతున్న తరుణంలో, 1940లోనే ఆత్మగౌరవం, స్వపరిపాలన పునాదులుగా కొమురం భీం సాయుధ తిరుగుబాటు చేశాడు. అతని ముందు చూపు వివిధ ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తున్నది. బాబేఝరి లోద్దుల్లో పన్నెండు గూడేలపై రాజ్యా ధికారం కోసం తుడుం మోగించిన కొమురం భీమ్ వారసత్వం నేటికీ దండకారణ్యంలో సాగుతున్నది.

1901, అక్టోబర్ 22న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి ఏజెన్సీ గ్రామంలో గిరిజన గోండు తెగకు చెందిన దంపతులకు కొమురం భీమ్ జన్మించాడు. భీమ్ తండ్రి కొమురం చిన్నూ అటవీ శాఖ సిబ్బంది దాడిలో చనిపోయాడు. భీమ్‌కు 15 ఏళ్ల వయసులో కెరామెరి ఘాట్స్ సర్దాపూర్ గ్రామానికి వలస వెళ్లింది. భీం వ్యవసాయం చేస్తూ సాధారణ జీవనం సాగించాడు. నిజాం ఇన్‌ఫార్మర్ సిద్దికి అనే వ్యక్తి భీమ్ భూమిని ఆక్రమించాడు. ఆ కొండల్లో ఆరుగాలం కష్టపడి, అహర్నిశలు శ్రమిస్తే పంట పండేవి. అప్పటివరకు తమదే అనుకున్న భూమి, ఇతరుల పేరు మీద పట్టాలుగా మారిపోయేవి. ఎవరో వచ్చి తమ భూములను, ఆస్తులను కబ్జా చేసేవారు. పాలకుల అండతో అధికారులు అనేక దౌర్జన్యాలకు పాల్పడేవారు. కనీసం మానప్రాణాలకు కూడా రక్షణ ఉండేది కాదు. భీమ్ తన చిన్నతనం నుంచే ఇలాంటి దౌర్జన్యాలను ఎన్నో చూస్తూ పెరిగాడు. సన్నిహిత మిత్రుడు కొమరం సూరు ద్వారా తన ప్రాంతంలో పరిస్థితి అర్థం చేసుకున్నాడు.

అల్లూరి స్ఫూర్తి

విశాఖ మన్యంలో అల్లూరి సీతారామరాజు చేసిన ఆందోళనలు, స్వాతంత్ర్య పోరాటాల నుండి ప్రేరణ పొందాడు. మన్యం వీరుల పోరాటగాథలు తాతల ద్వారా తెలుసుకుంటూ భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ (నీరు, అటవీ భూమి) అనే సందేశంతో ఆదివాసీలు ఆకర్షితులై స్ఫూర్తి పొందారు. ఈ సమయంలో ఒకరోజు భీమ్ కుటుంబం పనిచేసే పాలం తనదేనంటూ సిద్దిఖీ జాగీర్దార్ అక్కడికి వచ్చాడు. ఆ పండించిన పంట మొత్తం తనదేనంటూ దౌర్జన్యం చేసి, కాకుంటే పండించిన పంటకు కౌలు చెల్లించాలని బెదిరించాడు. దీనికి కొమురం భీమ్ తిరస్కరించే క్రమంలో ఇద్దరి మధ్య చెలరేగిన వాగ్వాదం, ఘర్షణకు దారితీసి ఆగ్రహావేశంతో భీమ్ దాడి చేయడంతో సిద్దిఖీ అక్కడికక్కడే మరణించాడు. భీమ్ తప్పించుకుని, తలదాచుకోవడానికి అస్సాం వెళ్ళాడు. ఐదేళ్లపాటు కాఫీ, తేయాకు తోటల్లో కూలీగా పనిచేశాడు. కార్మిక ఉద్యమాలను చవిచూశారు. తాను భీమ్ అనే విషయం చెప్పకుండా పేరు, ఊరు, వేషం అన్ని మార్చేశాడు. ఈ క్రమంలో వివిధ భాషలు నేర్చుకుంటూ వాటిపై పట్టు సాధించాడు. చదవడం, వ్రాయడం నేర్చుకున్నాడు. తన వాళ్ల కోసం తిరిగి సొంత ఊరికి వచ్చాడు. భీమ్ తిరిగి వచ్చేసరికి అక్కడ మరింత దుర్భర పరిస్థితులను చూసి చలించిపోయాడు. బానిస బతుకులకు వ్యతిరేకంగా తిరుగుబాటుజెండా ఎగరవేశాడు. ఆదిలాబాద్‌లోనిదాదాపు 12 గ్రామాలు తమ భూముల కోసం పోరాటానికి సిద్ధమయ్యాయి. గోండు, కోయ యువకులతో భీమ్ గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. ఆయుధాలతో పోరాడటానికి గిరిజన ప్రజలను సేకరించి శిక్షణ ఇచ్చాడు. అతను ప్రారంభించిన గెరిల్లా యుద్ధం ప్రధాన ప్రదేశంగా జోడేఘాట్ మారింది. ఈ గెరిల్లా యుద్ధం సహించలేక నిజాం ఆదివాసీలపై దాడి చేయించాడు. కుర్దుపటేల్ అనే నమ్మక ద్రోహి ఇచ్చిన సమాచారంతో 1940 అక్టోబర్ 27న, నిజాం సైన్యం గోడెఘాట్ అడవుల్లో కొమరం భీం స్థావరాన్ని ముట్టడించి హతమార్చింది. ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీమ్ వీరమరణం పొందాడు. అప్పటినుండి తేదీతో సంబంధం లేకుండా తిథి రోజునే కొమరం భీమ్ వర్థంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీగా కొనసాగుతోంది.

- నందిరాజు రాధాకృష్ణ
98481 28215

అక్కసుతోనే అబద్ధాల ప్రచారం



తెలంగాణలో అధికారంలోకి రావడమే ఏకైక ధ్యేయంగా ప్రతిపక్షాల ఆరాటం ఎక్కువైపోయింది. తాము ఏమి చేశామో చెప్పుకోకుండా, భవిష్యత్తులో తెలంగాణకు ఏం అభివృద్ధి చేస్తామనేది చెప్పకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అస్పష్ట వైఖరి ప్రజలకు అర్థం కావడం లేదు. తెలంగాణలో ఇప్పుడు ప్రతిపక్షాలు కొత్త రాగం ఎత్తుకున్నాయి. తెలంగాణలో ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత ఉందని అబద్ధాల ప్రచారాన్ని సృష్టిస్తున్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతున్నాడన్న భయం, అక్కసుతోనే ఈ ప్రచా రం చేస్తున్నారు. కేసీఆర్ మూడోసారి అధికారం చేపడితే దక్షిణ భారతదేశంలో ఓ బలమైన శక్తిగా దేశానికి నాయకత్వం వహిస్తారేమోనన్నది వారి భయం. ఒకవేళ అదే గనుక జరిగితే తెలంగాణలో, అటు దేశంలో తమ ఆటలు సాగవనే అంచనాకు వచ్చిండు జాతీయ పార్టీలు వచ్చాయి. ఎలాగైనా ఈసారి కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టి అయన స్థానికి కొంత తగ్గిద్దామనే భ్రమలో విపక్ష పార్టీలు ఉన్నాయి. అందుకోసం అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. అయినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు.

తెలంగాణ ప్రాంతం ప్రస్తుతం అధ్వానంగా మారడానికి ప్రధానంగా కాంగ్రెస్ పార్టీనే కారణం. ఆంధ్రతో కలపడం నుంచి... మలి విడత తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మ బలిదానాల వరకు కాంగ్రెసే కారణం. చాలాకాలం పాటు తెలంగాణను అడ్డుకునే ప్రయత్నమే చేశారు. సబ్బండ వర్గాలను ఏకం చేసి.. చావుకు తెగించి ముందు నిలబడి చేసిన ఉద్యమంతో కేసీఆర్ తెలంగాణను సాధించారు. అలాంటి ప్రజల ఆకాంక్షను సాకారం చేశారు. తొలిసారి 2014లో ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొదలు ... అభివృద్ధి ఉద్యమాన్ని నిర్విరామంగా కృషి చేస్తూ వస్తున్నారు.

ఆరు సూత్రాల పథకం అమలు చేస్తామని ఆనాడు, ఆరు సూత్రాలు పేరుతో నేడు ఆరు గ్యారంటీలంటూ తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. ఆనాడు ఆరుసూత్రాలు అంటూ మభ్యపెట్టినప్పటికీ తెలంగాణకు జరిగిన అభివృద్ధి, రాజకీయ వాటా శూన్యం. 610 జీవో అమలు చేస్తామని, తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ వారికే ఉద్యోగాలు ఇస్తామని ఒక్కటా, రెండా.. రాజకీయ అధికారం కోసం తెలంగాణ ప్రాంతాన్ని ఆశల పునాదుల మీద ఉంచి తెలంగాణను ఎడారిగా మార్చిన చరిత్ర కాంగ్రెస్‌ది. తెలంగాణ ఇచ్చింది మేమే... అంటూ మరో ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, మలివిడత ఉద్యమం మండితేగానీ ఇవ్వలేదనే సంగతి మరిచిపోయింది. తెలంగాణ ను అణువణువు ఆగం జేసిన పార్టీ కాంగ్రెస్. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తెలంగాణకు మాది గ్యారంటీ అనడాన్ని తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు. ఉద్యమ నాయకుని నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అంటూ తెలంగాణ ప్రజలు స్పష్టతకు వచ్చారు.

మరోవైపు బీజేపీ పార్టీ తమ అధినాయకత్వాలను దింపి... ఎన్నికల కోసం హడావుడి అభివృద్ధి ప్రచారం భోత్సవాలు చేయించారు. పదేళ్లు పసుపు బోర్డు కోసం పట్టించుకోని నరేంద్ర మోడీ ఎన్నికల సమయానికి ఇందూరుకు వచ్చి పసుపు బోర్డు ప్రకటన చేసి.. కేసీఆర్ కుటుంబంపై అందమైన అబద్ధాలతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. తెలంగాణపై విషం చిమ్ముతూ తెలంగాణ ఏర్పాటును పదే పదే మోడీ వ్యతిరేకిస్తూనే ఇక్కడ అధికారం కోసం ఆరాటపడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో బీజేపీ ప్రత్యక్షంగా పాల్గొన్నది లేదు. బిల్లు పెడితే మద్దతు ఇస్తామని చెప్పుకొచ్చిందే తప్ప పార్లమెంటులో తెలంగాణ అన్యాయాలపై ప్రశ్నించలేక పోయింది. తెలంగాణ ఇప్పుడు దశాబ్దాల చరిత్ర ఉన్న జాతీయ పార్టీలను ఢీకొట్టే స్థాయికి దశాబ్ద కాలంలోనే ఎదిగింది. ఆ భయంతోనే ఇప్పుడు దెబ్బతీయకుంటే కేసీఆర్ అనే రాజ కీయ శక్తి భారతదేశ రాజకీయాలలో సంచలనంగా మారతారనే భయం పట్టుకుంది. కేసీఆర్‌కు ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది. అందుకే ఆయన నిర్ణయాల్లో నాన్చుడు వైఖరి అసలే ఉండదు. మానవీయ పథకాలతో ఈపదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతి.. ప్రతీ ఇంట్లో చిరునవ్వులై పూస్తున్నాయి. ఈ మధ్యనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించింది. ఇటు వంటి శాశ్వత అనేకమైన పథకాలను ప్రారం భిస్తూ... తెలంగాణ సంక్షోభాన్ని సుభిక్షం చేసున్నది. అటువంటి కేసీఆర్‌ను ఓడించాలంటూ మాట్లాడడాన్ని తెలంగాణ సమాజంవారి అధికార దాహాన్ని పసిగట్టాల్సిన అవసరం ఉంది. తెలంగాణ అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో లేని ఈ జాతీయ పార్టీలతో తెలంగాణ అభివృద్ధి సాధ్యమా? తెలంగాణ అభివృద్ధికి డిల్లీ అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితిని మనం ఎందుకు తీసుకురావాలే. అధికార దాహానికి తెలంగాణను వేదికగా కాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

- సంపత్ గడ్డం
78933 03516

ఆరని చిచ్చు..!



యుద్ధానికి హృదయం ఉండదు. ఆయుధానికి ఎప్పుడు జాలిపుట్టదు. యుద్ధానికి గెలుపు ఓటమి తప్ప నీతి ఉండదు. పాలస్తీనాకూ, ఇజ్రాయిల్‌కూ మధ్య జరుగుతున్న యుద్ధంలో కొన్ని వేలమంది పిల్లలూ, స్త్రీలూ, పురుషులూ, వృద్ధులూ, హత్యలకు గురైరు. దురాక్రమణలూ, హత్యలూ ప్రధానంగా ఇజ్రాయిల్‌వైపునుంచే జరిగాయి. మొన్న మొదలైంది మాత్రం పాలస్తీనాకు చెందిన 'హమాస్' దాడితోనే! మెజారిటీ పాలస్తీనా జనాలు ఓట్లు వెయ్యగా ప్రభుత్వాధికారంలోకి వచ్చిన పార్టీ హమాస్. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత, ఐక్యరాజ్యసమితి పాలస్తీనా భూభాగాన్ని రెండు రాజ్యాలుగా ఇజ్రాయిల్‌గానూ, పాలస్తీనాగానూ విభజించాలని తీర్మానించింది. ఇజ్రాయెల్, తనకు కేటాయించిన భూభాగాన్ని మించి ఇంకా ఆక్రమించే ఉద్దేశంతో, 1948లో బ్రిటన్ పాలన ముగిశాక, స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. దాన్ని పాలస్తీనా అరబ్బులు వ్యతిరేకించగా యుద్ధం జరిగింది. ఆ యుద్ధం సమయంలో, ఇజ్రాయిల్ తనకి ఐక్యరాజ్యసమితి కేటాయించిన భూభాగాన్ని దాటి, పాలస్తీనాలో అనేక ప్రాంతాల్ని ఆక్రమించుకుంది. ఇంక అప్పటినించీ, ఇప్పటి దాకా యుద్ధాలూ, శాంతి చర్చలూ, కాల్పుల విరమణలూ, మళ్ళీ ఆక్రమణలూ, యుద్ధాలూ తరచూ జరుగుతూనే ఉన్నాయి. పాలస్తీనా ప్రజలవైపు న్యాయం వుందనీ, ఇజ్రాయిలే దురాక్రమణదారనీ ప్రపంచ దేశాలన్నిటికీ తెలుసు. కానీ, అగ్రరాజ్యాల ఆర్థిక, రాజకీయ లావాదేవీల వల్ల, సమస్యకి పరిష్కారం దొరకలేదు. అందుకే, పాలస్తీనా జనం, తమ రక్షణ కోసం, ఉగ్రవాద సంస్థగా ముద్రపడినప్పటికీ, 'హమాస్'ని అధికారంలోకి రానిచ్చారు. ఉగ్రవాద సంస్థలు చేసే పనులేమిటంటే శత్రు పక్షపు సైన్యంతో తలపడడం, శత్రుపక్షపు ప్రజల్ని బెదిరించడం, బలవంతంగా ఎత్తుకెళ్ళడం, చిత్రవధలకు గురిచేయడం, చంపడం వంటి క్రూరమైన పనులు చెయ్యడం. ఇజ్రాయల్ ప్రభుత్వానిది కూడా ఉగ్రవాద పంథాయే అని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఎన్నో ఆధారాలతో, ఎప్పటినించో చెపుతున్నాయి. ఇప్పుడు జరుగుతున్న క్రూర చర్యలకు ప్రధాన బాధ్యత ఇజ్రాయిల్‌దే అయినా, హమాస్ చర్యలు కూడా ఒక కారణం! కానీ, ఇప్పుడు, పాలస్తీనా వైపునించీ జరిగిన మారణకాండనే పదే పదే ఎత్తి చూపుతున్నాయి. ఇజ్రాయిల్‌కు చెందిన పసిపిల్లల్ని హమాస్ కిరాతకంగా చంపిన దృశ్యాలను పదే పదే చూపుతున్నారు. హమాస్ చర్యల్ని మాత్రమే చూపి, ఇజ్రాయిల్ సైన్యం జరుపుతున్న కిరాతకాల్ని ఖండించకపోవడం దారుణం. ఇజ్రాయెల్ ప్రతీకార ఏకపక్ష దాడులతో ఇరవై మూడులక్షల మంది గాజా పౌరులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇజ్రాయెల్ పూర్తి యుద్ధ సన్నాహాల్లో ఉంది. ఒక్క గాజా మీదనే గాక ఇరుగుపొరుగు అరబ్ దేశాలను రెచ్చగొడుతూ ఉగ్రవాదుల సాకుతో అడపదడపా దాడులు చేస్తున్నది. వాటి తీవ్రతను పెంచేందుకు సరిహద్దుల్లోని తమ గ్రామాల్లో ఉన్న జనాన్ని ఖాళీ చేయిస్తున్నది. దానికి ప్రతిగా లెబనాన్ కూడా తన పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నది. ఇజ్రాయెల్-అమెరికా కూటమి దేశాల ఆగడాలను నివారించేందుకు, పాలస్తీనియన్ల తరపున అవసరమైతే రంగంలోకి దిగేందుకు ఇరుగు పొరుగు దేశాలు కూడా సిద్ధపడుతున్నాయి. మరోవైపున అమెరికా, ఐరోపాలోని అనేక పట్టణాల్లో లక్షలాది మంది జనం వీధుల్లోకి వచ్చి గాజాపై దాడులను నిరసిస్తున్నారు. హమాస్‌కంటే పెద్ద శక్తిగా ఉన్న హిజబుల్లా గనుక పోరుకు దిగితే తీవ్ర పరిస్థితి ఏర్పడుతుంది. హిజ్‌బుల్లా దగ్గర స్వల్ప శ్రేణి ఖండాంతర క్షిపణులు, డ్రోన్లు, మానవరహిత ప్రయోగ వ్యవస్థలు ఉన్నాయి. వాటిని రంగంలోకి దింపితే పోరు తీరే మారిపోతుంది. ప్రస్తుతం అది యుద్ధాన్ని కోరుకోవటం లేదని, అమెరికా, ఇజ్రాయెల్ గనుకవారిని ఆవైపునకు నెడితే రంగంలోకి దిగుతుందని పరిశీలకులు అంటున్నారు. మరోవైపు లెబనాన్ సరిహద్దులో ఉన్న హిజబుల్లా సాయుధులపై ఇజ్రాయెల్ దాడులు చేసి కవ్విస్తున్నది. 2019లో అమెరికా మిలిటరీ గూఢచారుల సమాచారం మేరకు హిజబుల్లా వద్ద లక్షా 50వేల రాకెట్లు, ఇజ్రాయెలీ సంస్థ ఒకటి గతేడాది చెప్పినదాని ప్రకారం రెండువేల మానవరహిత ఆయుధ ప్రయోగ వాహనాలు ఉన్నాయి. వెయ్యి కిలోమీటర్ల దూరం వరకు వెళ్లే ఆయుబ్, షాహెద్ వంటి క్షిపణులు కూడా ఉన్నాయి. ఇజ్రాయెల్ వద్ద అధునాతన వైమానిక దళం ఉన్నప్పటికీ హిజబుల్లా వంటి సంస్థల వద్ద ఉన్న నిఘా, ఇతర పరికరాలతో గురిచూసి విమానాలను కూల్చివేసే అవకాశం ఉంది. గడచిన ఏడు దశాబ్దాలుగా పాలస్తీనా యోధులను అణచేందుకు ఇజ్రాయెల్ చేయని ప్రయోగం లేదు. కానీ ఎప్పటికప్పుడు కొత్త శక్తులు, గెరిల్లా పద్ధతుల్లో దాడులతో తెగబడుతూనే ఉన్నాయి. ఇప్పుడు హమాస్‌ను అణచివేయటం అంత తేలిక కాదు. 2006లో జరిగిన రెండవ లెబనాన్ పోరులో హిజబుల్లా పెద్దసంఖ్యలో ఇజ్రాయెల్ సైనికులను హత మార్చింది. ఇటీవలి కాలంలో తన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకుంది.

- ఎన్. సీతారామయ్య
94409 72048

రియాన్ పరాగ్ కొత్త చరిత్ర

- టీ20ల్లో వరుసగా ఆరు హాఫ్ సెంచరీలతో సంచలనం
- కేరళపై గెలిచిన అస్సాం, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ



ముంబై: ఐపీఎల్ యువ క్రికెటర్ రియాన్ పరాగ్ టీ20 క్రికెట్‌లో కొత్త చరిత్ర సృష్టించాడు. ఇండియాన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్తాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించే రియాన్ పరాగ్ దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20లో అస్సాం జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో చెలరేగి బ్యాటింగ్ చేస్తున్న పరాగ్ కొత్త హిస్టరీని క్రియేట్ చేశాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో వరుసగా ఆరు హాఫ్ సెంచరీలు సాధించిన తొలి క్రికెటర్‌గా కొత్త వరల్డ్ రికార్డును నమోదు చేశాడు. ప్రపంచ అగ్రశ్రేణి బ్యాటర్లకు సాధ్యం కాని కొత్త రికార్డును యువ బ్యాటర్ పరాగ్ సాధించి సంచలనం సృష్టించాడు. శుక్రవారం ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో అస్సాం 2 వికెట్లతో కేరళను ఓడించింది. ఈ టోర్నీలో కేరళ తొలి ఓటమి రుచి చూసింది. గ్రూప్-బిలో కేరళ 7 మ్యాచుల్లో 6 గెలిచి అగ్ర స్థానంలో ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో అస్సాం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కేరళ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 127 పరుగులే చేసింది. ఓపెనర్ రోహన్ కున్నుమల్ (31; 32 బంతుల్లో 2 ఫోర్లు) పర్వాలేదనిపించినా.. చివర్లో అబ్దుల్ బాసిత్ (46 నాటౌట్; 31 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), సచిన్ బేబి (18 నాటౌట్) దూకుడుగా ఆడటంతో కేరళ ఆమాత్రం స్కోరును సాధించ గలిగింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన అస్సాం బ్యాటర్లు కూడా తడబాటుకు గురయ్యారు. వరుస క్రమంలో వికెట్లు కోల్పోతూ ఓటమి అంచుల్లో పడిపోయారు. ఈ సమయంలో అస్సాం సారథి రియాన్ పరాగ్ అద్భుతమైన బ్యాటింగ్‌తో తమ జట్టును ఆదుకున్నాడు. ప్రత్యర్థి బౌలర్ల ధాటికి వరుసగా వికెట్లు పడుతున్నా తాను మాత్రం నిలకడగా రాణిస్తూ సిక్సర్లతో విజృంభించాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న పరాగ్ ఆఖర్లో అజేయంగా ఉండి తమ జట్టును మరో మూడు బంతులు మిగిలుండగానే విజయ తీరాలకు చేర్చాడు. దీంతో అస్సాం 19.3 ఓవర్లలో (130/8) స్కోరుతో లక్ష్యాన్ని చేదించింది. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన రియాన్ పరాగ్ (57 నాటౌట్: 33 బంతుల్లో 1 ఫోర్, 6 సిక్స్‌లు) టీ20ల్లో వరుసగా ఆరో హాఫ్ సెంచరీ నమోదు చేసి కొత్త చరిత్ర లిఖించు కున్నాడు. పరాగ్ ఈ టోర్నీలో వరుసగా (61, 76 నాటౌట్, 53 నాటౌట్, 76, 72, 57 నాటౌట్) హాఫ్ సెంచరీలు నమోదు చేశా డు. ఈ టోర్నీకి ముందు దియోదర్ ట్రోఫీ లోనూ రియాన్ పరాగ్ 102 నాటౌట్, 95 పరుగులు చేశాడు. వరుస మ్యాచు ల్లో అద్భుతమైన బ్యాటింగ్‌తో రాణిస్తూ సెలక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు.

పాక్ ఆశలు ఆవిరి

- ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా గెలుపు
- నాలుగు వికెట్లతో చెలరేగిన షంసీ
- రాణించిన మర్క్‌రమ్



చెన్నై: ఐసీసీ వన్డేప్రపంచకప్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఒక్క వికెట్‌తో విజయం సాధించింది. 271 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన సఫారీ జట్టు 47.2 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి గట్టెక్కింది. పాక్ బౌలర్లు చివరి వరకు అద్భుతంగా పోరాడిన తమ జట్టును గెలిపించలేక పోయారు. దీంతో పాకిస్తాన్ ఒక్క వికెట్‌తో ఓటమిని చవిచూసింది. ఈ ఓటమితో పాక్ సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పాక్ మరోసారి నిరాశ పరిచింది. దక్షిణా విజయంలో కీలక పాత్ర పోషించిన తబ్రేజ్ షంసీ (4/60) ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో అయిడెన్ మర్క్‌రమ్ (91; 93 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడి తమ జట్టును విజయపథంలో నిలిపాడు. మొత్తంగా ప్రొటిస్ జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మళ్లీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.

మర్క్‌రమ్ క్లాస్ ఇన్నింగ్స్

271 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టులో అయిడెన్ మర్క్‌రమ్ (91; 93 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అద్భుత బ్యాటింగ్‌తో రాణించాడు. ఇతర బ్యాటర్లు విఫలమైన తాను మాత్రం బాధ్యతగా ఆడాడు. మరోవైపు బవుమా (28), మిల్లర్ (29), డికాక్ (24), వాన్ డర్‌డుస్సెన్ (21) తమ వంతు సహకారం అందించడంతో సఫారీ జట్టు మరో 16 బంతులు మిగిలుండగానే 271/9తో విజయఢంకా మోగించింది. పాక్ బౌలర్లలో షాహిన్ అఫ్రిదీ 3 వికెట్లు పడగొట్టగా.. రవూఫ్, వసీం, ఉసామా మీర్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

ఆదిలోనే షాక్

టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ ముందు బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో పాక్ బ్యాటర్లు మైదానంలోకి అడుగుపెట్టారు. కొద్దిసేపటికే సారథి నిర్ణయం తప్పని తేలింది. ఇప్పటికే వరుస ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించే స్థితిలో ఉన్న పాక్‌ను ఓపెనర్లు మరోసారి నిరాశ పరిచారు. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చెత్త షాట్లతో పెవిలియన్ బాట పట్టారు. ముందు మంచి ఫామ్‌లో ఉన్న అబ్దుల్లా షఫీక్ (9) జాన్సన్ బౌలింగ్‌లో ఔటయ్యా డు. దీంతో పాక్ 20 పరుగులకే తొలి వికెట్ కోల్పో యింది. మరోవైపు కొద్ది సేపు ఆలరించిన మరో ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ 18 బంతుల్లో 2 ఫోర్లతో 12 పరుగులే చేసి వెనుదిరిగా డు. భారీ స్కోరు సాధించడంలో ఘోరంగా విఫ లమయ్యా డు. దీంతో పాక్ 38 స్కోరుకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది.

బాబర్, రిజ్వాన్ పోరాటం

ఈ దశలో సారథి బాబర్ ఆజమ్‌తో కలిసి వికెట్‌కీపర్ బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్ పాక్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోరు బోర్డు ను ముందుకు సాగించారు. బాబార్ సమన్వ యంతో ఆడుతుంటే రిజ్వాన్ మాత్రం చెలరేగి బ్యాటింగ్ చేశాడు. అవకాశం దొరికినప్పుడు చెత్త బంతులను బౌండరీలకు తరలిస్తూ వేగంగా పరుగు లు రాబట్టుకున్నాడు. ఈ జంటను విడదీయడానికి సఫారీ బౌలర్లు ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయితే చివర్లో వారికి ఫలితం దక్కింది. దూకుడుగా ఆడుతున్న మహ్మద్ రిజ్వాన్ (31; 27 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్)ను కొయిట్జీ అద్భుత బంతితో క్లాసెన్ చేత క్యాచ్ పట్టించాడు. 48 పరుగుల కీలక భాగస్వా మ్యానికి తెరపడింది. ఈ దశలో సీనియర్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్‌తో కలిసి బాబర్ పాక్ స్కోరుబో ర్డును ముందుకు నడిపించాడు. వీరిద్దరూ ఆచితూచి ఆడుతూ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో పాక్ స్కోరు నత్తనడకన సాగింది. ఈ క్రమంలోనే పాక్ 19.4 ఓవర్లలో 100 పరుగుల మైలు రాయిని పూర్తి చేసుకుంది. ఈ దశలో బౌల్ అందుకున్న దక్షిణాఫ్రికా స్పిన్నర్ తబ్రేజ్ షంసీ పాక్ బ్యాటర్లను హడలెత్తించా డు. బంతిని అద్భుతంగా స్పిన్ చేయిస్తూ పాక్ బ్యాటర్లపై ఎదురు దాడికి దిగా డు. ఇతని ధాటికి ఆచితూచి ఆడుతున్న ఇఫ్తికార్ అహ్మద్ 31 బంతుల్లో ఫోర్, సిక్సర్‌తో 21 పరుగులు చేసి వెనుదిరిగాడు. మరోవైపు బాధ్యతగా ఆడుతున్న కెప్టెన్ బాబర్ 64 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేశా డు. కాని ఆ తర్వాతి బంతికే షంసీ అద్భుత బంతితో బాబార్ ఆజమ్ (50; 65 బంతు ల్లో 4 ఫోర్లు, 1 సిక్స్)ను పెవిలి యన్‌కి పంపాడు. దీంతో పాక్ 141 పరుగులకే కీలకమైన 5 వికె ట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిపోయింది.

ఆదుకున్న షకీల్, షాదాబ్

ఈ దశలో సౌద్ షకీల్, షాదబ్ ఖాన్ చిరస్మరణీయ బ్యాటిం గ్‌తో పాకిస్తాన్ ను ఆదు కు న్నారు. ఒక దశలో రెండు వందల మార్కు ను దాటడం కష్టమను కున్న పాకిస్తా న్‌ను వీరి ద్దరూ చివరికీ పోరా డగ లిగే స్కోరును అందిం చగలి గారు. ఇద్దరూ దూకుడుగా ఆడు తునే మరోవైపు వికెట్ పడ కుండా జాగ్రత్త పడ్డారు. షాదబ్ భారీ షాట్లతో సఫారీ బౌలర్లపై విరుచు కపడ్డాడు. ఈ క్రమం లోనే పాక్ జట్టు కూడా 36.2 ఓవర్లలో 200 పరుగుల మార్కును అందుకుంది. అయితే చివరికి సఫారి బౌలర్ల శ్రమకు ఫలితం దక్కింది. చెలరేగి బ్యాటింగ్ చేస్తున్న షాదాబ్ ఖాన్ (43; 36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు)ను కోయిట్జీ పెవిలియన్‌కి పంపడం తో పాక్ 225 స్కోరు వద్ద ఆరో వికెట్ కోల్పో యింది. వీరిద్దరూ ఆరో వికెట్‌కు కీలకమైన 84 పరుగులు జోడించి పాక్‌ను ఆదుకున్నారు. ఆ తర్వాత హాఫ్ సెంచరీ సాధించిన సౌద్ షకీల్ (52, 52 బంతుల్లో 7 ఫోర్లు) కూడా తన వికెట్‌ను షంసీకి అందించాడు. తర్వాత పాక్ 46.4 ఓవర్లలో 270 కి ఆలౌటైంది.



వన్డే ప్రపంచకప్ - 2023 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	టై	పా	ర.రే
ద.ఆఫ్రికా	6	5	1	0	10	2.032
ఇండియా	5	5	0	0	10	1.353
న్యూజిలాండ్	5	4	1	0	8	1.481
ఆస్ట్రేలియా	5	3	2	0	6	1.142
శ్రీలంక	5	2	3	0	4	-0.205
పాకిస్తాన్	6	2	4	0	4	-0.387
అఫ్గానిస్తాన్	5	2	3	0	4	-0.969
బంగ్లాదేశ్	5	1	4	0	2	-1.253
ఇంగ్లండ్	5	1	4	0	2	-1.634
నెదర్లాండ్స్	5	1	4	0	2	-1.902

హైదరాబాద్ ఘన విజయం

- మెరిసిన రక్షన్‌రెడ్డి, తన్మయ్
- ఐదు వికెట్లతో హర్యానా చిత్తు

జైపూర్: దేశవాళీ మెగా టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో హైదరాబాద్ జైత్రయాత్రను కొనసాగిస్తూ ఆరో విజయాన్ని నమోదు చేసుకుంది. శుక్రవారం ఇక్కడ జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్యానా హైదరాబాద్ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన హైదరాబాద్ 15.4 ఓవర్లలోనే 141/5 స్కోరుతో లక్ష్యాన్ని చేదించింది. దీంతో హైదరాబాద్ 5 వికెట్లతో ఘన విజయాన్ని నమోదు చేసుకుంది. మన బౌలర్లు ఆది నుంచే కట్టుదిట్టమైన బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను పరుగులు చేయకుండా నియంత్రిం చారు. మరోవైపు వరుస విరామాల్లో వికెట్లు పడగొడు తూ వారిని కట్టడి చేశారు. దీంతో హర్యానా ఓపెనర్లు హర్షల్ పటేల్ (6), అంకిత్ క ుమార్ (2) తక్కువ స్కోరుకే పెవిలియన్ బాట పట్టారు. తర్వాత కెప్టెన్ హిమాన్షూ రాణా (14), నిషాం త్ సింధు (15 బంతుల్లో 25) తమ జట్టును ఆదుకునే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. రక్షన్ రెడ్డి అద్భుత బంతులతో వారిని పెవిలియన్ దారి చూపెట్టాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన యశు శర్మ (4)ను కెప్టెన్ తిలక్ వర్మ పట్టీ కొట్టించాడు. ఈ దశలో వికెట్‌కీపర్ బ్యాట్స్‌మన్ సర్వేశ్ రోహిల్లా (40; 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), రాహుల్ తెవాటియా (16 బంతుల్లో 19) ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ హైదరా బాద్ బౌలర్లు వారి ప్రయత్నాలను తిప్పికొట్టారు. చివర్లో మరింతా రెచ్చి పోయిన హైదరాబాదీ బౌలర్లు ధనాధన్ వికెట్లు తీయడంతో హర్యానా జట్టు 20 ఓవర్ల లో 139/9 పరుగులకే పరిమితమైంది. హైదరాబాద్ బౌలర్లలో రక్షన్ రెడ్డి (3/17) విజృంభించగా.. తణయ్ త్యాగరాజన్ (2/18), చామ మిలింద్ (2/26) దూకుడు ప్రదర్శించారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన హైదరాబా ద్‌కు ఓపెనర్లు మరోసారి మంచి ఆరంభాన్ని అందించా రు. తొలి వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన అనంతరం తన్మయ్ అగర్వాల్ (27; 19 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఔటయ్యాడు. చెలరేగి ఆడుతున్న మరో ఓపెనర్ రోహిత్ రాయుడు 13 బంతుల్లోనే 3 ఫోర్లు, 1 సిక్స్‌లతో 23 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఆ తర్వాత కెప్టెన్ తిలక్ వర్మ (11) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేక పోయా డు. మరోవైపు రాహుల్ బుడ్డి (15) కూడా ఔటవడంతో హైదరాబాద్ 80 స్కోరుకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రాహుల్ సింగ్, చందన్ సహాని అద్భుతంగా ఆడి జట్టున గాడిలో పెట్టారు. చెలరేగి ఆడిన చందన్ చివరికి 15 బంతు ల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సహాయంతో 23 పరుగులు చేసి వెనుదిరగగా.. రాహుల్ సింగ్ (26 నాటౌట్; 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) హైదరాబాద్ విజయాన్ని పూర్తి చేశాడు. హైదరాబాద్ 15.4 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసి మరో గెలుపును తమ ఖాతాలో వేసు కుంది. హర్యానా బౌలర్లలో సుమిత్ కుమార్‌కి రెండు వికెట్లు లభిం చగా.. హర్షల్ పటేల్, జయంత్ యాదవ్, యుజువేంద్ర చాహల్‌తలో వికెట్ దక్కించుకున్నారు.



భారత్- పాక్ మ్యాచ్ డ్రా

సుల్తాన్ ఆఫ్ జోహర్ కప్ జూనియర్ హాకీ టోర్నీ

కౌలాలంపూర్ (మలేషియా): సుల్తాన్ ఆఫ్ జోహర్ కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తొలి మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-3 గోల్స్‌తో చిరకాల ప్రత్యర్థి పాకి స్తాన్‌తో డ్రా చేసు కుంది. టోర్నీలో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. నువ్వా నేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో 30వ నిమిషంలో అమన్‌దీప్ లక్రా కళ్లు చెదిరే గోల్‌తో భారత్ గోల్స్ ఖాతా తెరిచాడు. ఈ వెంటనే పాకిసాన్ కూడా తొలి గోల్ సాధించి స్కోరును సమం చేసింది. పాక్ తరపున అర్బాజ్ అహ్మద్ 31వ నిమిషంతో తొలి గోల్ సాధించాడు. అనంతరం ఇరు జట్లు మరో గోల్ కోసం చాలా సేపు శ్రమించాయి. ఒకరి గోల్ పోస్టుపై మరొకరు దాడులు చేస్తూ మ్యాచ్‌లో ఉత్కంఠ ను ఎలకో ల్పాయి. చివరికి అబ్దుల్‌షాహిద్ 49వ నిమిషంలో గోల్స్ చేసి పాక్ అధిక్యాన్ని 2-1కి పెంచాడు. తర్వాత భారత్ కూడా మరో గోల్ కోసం గట్టిగా పోరాడింది. చివరికి 56వ నిమిషంలో ఆదిత్య అర్జున్ లలాగే అద్భుతమైన గోల్‌తో భారత్‌కు రెండో గోల్ అందించాడు. దాంతో స్కోరుమరోసారి 2-2తోసమానమైంది. ఇలాగే ఇరుజట్లు హోరా హోరీగా పోటీ పడుతూ గోల్స్ కోసం ప్రయత్నిస్తూ పోయారు. ఈ క్రమంలోనే అర్బాజ్ అహ్మద్ 58వ నిమిషంలో పాక్‌కు మూడో గోల్ అందించి తన ఖాతాలో రెండో గోల్‌ను వేసుకున్నాడు. దీంతో పాక్ మరోసారి తన ఆధిక్యాన్ని 3-2 పెంచుకుంది. అయితే వెంటనే పుంజుకున్న భారత్ నిమిషం వ్యవధిలోనే గోల్ సాధించి మ్యాచ్‌ను 3-3తో సమం చేసింది. 59వ నిమిషంలో ఉత్తమ్ సింగ్ చిరస్మరణీయ గోల్ సాధించాడు. అనంతరం పూర్తి సమయం ముగిసే వరకు మరో గోల్ నమోదు కాకపోవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రాగా ముగిసింది.



శీతల్‌దేవి బంగారం..!

- పారా ఆసియాగేమ్స్‌లో రెండో పసిడిని గెలిచిన యువ అర్చర్
- ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డు



హాంగ్‌జో: పారా ఆసియా క్రీడల్లో 16 ఏళ్ల యువ ఆర్చర్ శీతల్ దేవి సంచలనం సృష్టించింది. ఒకే ఏడిషన్‌లో భారత్‌కు రెండు బంగారు పతకాలు అందించిన తొలి మహిళా క్రీడాకారిణిగా కొత్త చరిత్ర నమోదుచేసింది. జమ్ము-కశ్మీర్‌కు చెందిన శీతల్ దేవి శుక్రవారం జరిగిన మహిళల వ్యక్తి విభాగం కంపౌండ్ ఈవెంట్‌లో తొలి స్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అంతకుముందు కొన్ని రోజుల క్రితమే జరిగిన కంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో శీతల్ తొలి గోల్డ్ మెడల్ సాధించింది. ఇప్పుడు వ్యక్తిగత విభాగంలో మరో పసిడిని అందుకొని తొలి మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. ఈ మెగా టోర్నీలో భాగంగానే మహిళల డబుల్స్‌లో శితల్ రజతప తకాన్ని కూడా గెలుచుకుంది. దీంతో శీతల్ దేవి ఖాతాలో మూ డు పతకాలు (హ్యాట్రిక్ మెడల్స్) వచ్చి చేరాయి. ఇక ఇటీవల అంకుర్ దామా పురుషుల విభాగంలో రెండు బంగారు పతకాలు సాధించిన తొలి భారత పారా క్రీడాకారుణిగా కొత్త చరిత్ర సృష్టించాడు.

బ్యాడ్మింటన్‌లో భారత్ హవా

పారా బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్ల హవా కొనసాగింది. ఐదో రోజు బ్యాడ్మింటన్‌లో భారత్‌కు 8 పతకాలు వచ్చాయి. అందులో 4 స్వర్ణాలు, 4 రజతాలు ఉన్నాయి. శుక్రవారం ఇక్కడ జరిగిన పురుషుల విభాగం సింగిల్స్ పారా బ్యాడ్మింటన్‌లో ప్రమోద్ భగత్ గోల్డ్ మెడల్ సాధించాడు. పురుషుల సింగిల్స్ ఎస్‌ఎల్-3 ఈవెంట్‌లో ప్రమోద్ భగత్ (2-1) 22-20, 18-21, 21-19 తేడాతో నితేశ్ కుమార్‌పై విజయం సాధించి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. మరోవైపు మహిళలసింగిల్స్ ఎస్‌యు5 ఈవెంట్‌లో తునిమతి మురుగేసన్ బంగారు పతకాన్ని గెలుచుకుంది. పురుషుల సింగిల్స్ ఎస్‌ఎల్4లో పసిడి కైవసం చేసుకున్నాడు. యతిరాజ్ సుహాస్ లలినకరె పురుషుల సింగిల్స్ ఎస్‌హెచ్6 ఈవెంట్‌లో కృష్ణ నాగర్ రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. పురుషుల డబుల్స్ ఎస్‌ఎల్3-ఎస్‌ఎల్4 ఈవెం ట్‌లో నితేశ్ కుమార్-తరుణ్ జోడీ తొలి స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. మరోవైపు పురుషుల డబుల్స్ ఎస్‌యు5లో చిరాగ్ బరెత-రాజ్ కుమార్ జంట సిల్వర్ మెడల్ సాధించింది.

భారత్ జోరు కొనసాగింది

పారా ఆసియా గేమ్స్‌లో శుక్రవారం కూడా భారత్ జోరు కొనసాగింది. ఐదో రోజు ఆటలు ముగిసే సరికి భారత్ 99 పతకాలు గెలుచుకొని సెంచరీకి పతకం దూరంలో నిలిచింది. 25 స్వర్ణాలు, 29 రజతాలు, 45 కాంస్యాలతో మొత్తం 99 మెడల్స్ సాధించి భారత్ 6వ స్థానంలో నిలిచింది. మరోవైపు చైనా 492 పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అందులో ఏకంగా 195 స్వర్ణాలు ఉండటం విశేషం. జపాన్ 39 పసిడిలతో రెండో స్థానం, ఇరాన్ 39 స్వర్ణాలతో మూడో స్థానం, దక్షిణ కొరియా 28, ఇండోనేషియా 26 పసిడి పతకాలతో వరుసగా 4,5 స్థానాల్లో నిలిచాయి. భారత్ 25 స్వర్ణాలతో ఆరో స్థానంలో ఉంది.





రితికా నయా చరిత్ర..!

- తొలి బంగారం పతకం సాధించిన మహిళా రెజ్లర్‌గా రికార్డు
- అండర్-23 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: భారత యువ రెజ్లర్ రితిక హూడా కొత్త చరిత్ర నమోదు చేసింది. అండర్-23 ప్రపంచకప్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో రితిక 76 కేజీల మహిళల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకుం ది. దీంతో ఈ విభాగంలో స్వర్ణాని నెగ్గిన తొలిభారత మహిళా రెజ్లర్‌గా కొత్త హిస్టరీని క్రియేట్ చేసింది. ఈ పోటీలకు ముందు 72 కేజీల విభాగంలో పోటీ చేసిన రితిక ఈ ప్రపంచకప్ కోసం తన బరువును 76 కేజీలకు మార్చుకుంది. శుక్రవా రం జరిగిన ఫైనల్లో భారత్ యువ రెజ్లర్ రితిక 9-2 తేడాతో అమెరికా స్టార్ రెజ్లర్, మాజీ జూనియర్ ప్రపంచ ఛాంపియన్ కెన్నెడి డ్లాడ్స్‌ను చిత్తు చేసింది. ఒక దశలో 3-2తో ఉన్న రితిక తర్వాత వరుస పాయింట్లు సాధిస్తూ మ్యాచ్‌ను 9-2తో ముగించి పసిడిని ముద్దాడింది. అంతకుముందు ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన అండర్-20 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో రితిక కాంస్య పతకం సాధించింది.



ఫైనల్లో కార్తిక్‌రెడ్డి జోడీ

న్యూఢిల్లీ: వరల్ టూర్ టెన్నిస్ 15కె ఐటీఎఫ్ ఫ్యూచర్స్ టెన్నిస్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ జోడీ గంట సాయి కార్తిక్ రెడ్డి-మనీష్ సురేశ్ కుమార్ ఫైనల్స్‌లో దూసుకెళ్లారు. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీస్‌లో కార్తిక్ రెడ్డి-మనీష్ జంట 7-6(7-3), 6-4 తేడాతో టాప్ సీడ్ జోడీ రామ్‌కుమార్ రామనాథన్-పురవ్ రాజా ద్వయంపై వరుస సెట్లలో విజయం సాధించారు. భారత స్టార్ రామ్‌కుమార్ ఇటీవల జరిగిన ఆసియా గేమ్స్‌లో రజత పతకం గెలుచుకున్నాడు. కానీ ఇక్కడ సెమీస్‌లో తెలంగాణ ప్లేయర్ కార్తిక్ రెడ్డి జంట ముందు మాత్రం తేలిపోయాడు. ఈ మ్యాచ్ తొలి సెట్‌లో ఇరు జంటలు హోరాహో రీగా తలపడ్డాయి. ఇద్దరూ చెరొక్క పాయింట్ సాధిస్తూ పోవడంతో మ్యాచ్‌లో తీవ్ర ఉత్కంఠం నెలకొం ది. చివరికి గేమ్ పాయింట్లో కార్తిక్ రెడ్డి జోడీ తొలి సెట్‌ను దక్కించు కుంది. ఆ తర్వాత రెండో సెట్‌లో ఆది నుంచే దూకుడుగా ఆడిన గంట సాయి ద్వయం 6-4తో ఈ సెట్‌తో పాటు మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకొని టైటిల్ పోరుకు అర్హత సాధించారు.

